విలేకరులు కావలెను

సీనియర్ జర్నలిస్టుల సారధ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.

99492 22450

ప్రభాత సూర్య
www.suryaa.news



ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news

హైదరాబాద్
11-4-2026
వెల: రూ.5/-
పేజీలు: 8
సంపుటి: 09
సంచిక: 213

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




# కవిత గురి పక్కా వ్యూహమేనా?

కవిత గులాబీ పార్టీని ఎందుకు టార్గెట్ చేశారు? అధికార పార్టీని కాదని ప్రతిపక్షాన్ని ఎందుకు లక్ష్యంగా చేసుకున్నారు? ఆమె ఉద్దేశం ఏంటి? ఈ వ్యూహం వెనుక అసలు లక్ష్యం ఏంటి? తెలంగాణ పొలిటికల్ సర్కిల్లో దీనిపైనే పెద్ద ఎత్తున చర్చ నడుస్తోంది.

- కాంగ్రెస్‌ను కాదని గులాబీ పార్టీని టార్గెట్ చేయడం దేనికి సంకేతం
- ముందుగా ప్రతిపక్షం, ఆ తరువాతే అధికారపక్షం
- కొత్త ప్రణాళికతో కేసీఆర్ తనయ

**ప్రభాత సూర్య తెలంగాణ బ్యూరో :** మరికొద్ది రోజుల్లో సొంత పార్టీ ఏర్పాటు దిశగా కవిత అడుగులు వేస్తున్నారు. ఈ క్రమంలో అధికార పార్టీని కాదని ఆమె గులాబీ పార్టీని టార్గెట్ చేస్తుండడం మాత్రం ప్రాధాన్యత సంతరించుకుంది. మారిన కాంగ్రెస్ సీన్.. మొన్నటి వరకు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఇబ్బందికరంగానే ఉంది. పంచాయితీ ఎన్నికలతో కొంత ఊపు వచ్చింది. మున్సిపల్ ఎన్నికలతో కాంగ్రెస్ పార్టీ పర్వాలేదనిపించింది. ఆపై కాంగ్రెస్ హై కమాండ్ సీఎం రేవంత్ రెడ్డికి పూర్తి స్వేచ్ఛ ఇచ్చింది. దీంతో కాంగ్రెస్ పార్టీలో అసమ్మతి తోక ముడిచింది. క్రమేపి సీఎం రేవంత్ రెడ్డికి అనుకూల వాతావరణం ఏర్పడుతోంది. కాంగ్రెస్ పార్టీలో ఉన్న విభేదాల పర్వం కూడా కొలిక్కి వచ్చినట్టు కనిపిస్తోంది.

2లో



## నేడు ఇస్లామాబాద్‌లో శాంతి చర్చలు

### నగరంలో రెడ్ అలర్ట్ ప్రకటన

### భారీగా బందోబస్తు ఏర్పాటు

**ఇస్లామాబాద్, ప్రభాత సూర్య :** అమెరికా–ఇరాన్ కాల్పుల విరమణకు అంగీకరించినా.. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మాత్రం తొలగిపోలేదు. సీజ్‌ఫైర్ వేళ.. శాంతి చర్చలకు పాకిస్థాన్ ఆతిథ్యం ఇస్తోంది. ఏప్రిల్ 11న శనివారం రాజధాని ఇస్లామాబాద్‌లో ఈ చర్చలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ హై అలర్ట్‌లోకి వెళ్లిపోయింది.



## వివాదంలో మోనాలిసా పెళ్లి

### పెళ్లినాటికి ఆమె మైనర్ అని గుర్తింపు

### భర్తపై పోక్సో కేసు నమోదు చేసిన పోలీసులు

**లక్నో, ప్రభాత సూర్య :** కుంభమేళాలో ఒక్క ఫోటోతో రాత్రికి రాత్రే సోషల్ మీడియా స్టార్‌గా మారిన గిరిజన యువతి మోనాలిసా ఇప్పుడు తీవ్ర వివాదంలో చిక్కుకుంది. ఆమె ప్రేమ వివాహం చట్టపరమైన

## పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలపై కాంగ్రెస్ ఫోకస్

### మహిళా బిల్లు, డిలిమిటేషన్ అంశాలపై చర్చ

- ఈ రెండు అంశాలపై కాంగ్రెస్ సుదీర్ఘ కసరత్తు
- రాజకీయ లబ్ధికోసంమే ప్రత్యేక సమావేశాలన్న ఖర్గే
- తెలంగాణలో డీ లిమిటేషన్ నూ రేవంత్ నివేదిక సమర్పణ

**న్యూఢిల్లీ, ప్రభాత సూర్య :** జాతీయ రాజకీయాల్లో రాబోయే మార్పులు, కేంద్ర ప్రభుత్వ వ్యూహాలను తిప్పికొట్టే దిశగా కాంగ్రెస్ అగ్రనాయకత్వం



2లో

## ప్రారంభోత్సవానికి రెడీ అవుతున్న భోగాపురం

- జూలైలో ప్రారంభోత్సవానికి తేదీలు ఖరారు
- జూలై 5వ తేదీ లేదా 8వ తేదీన దేట్లు ఫిక్స్ చేసిన ప్రభుత్వం
- ప్రారంభోత్సవానికి ప్రధాని మోదీకి ఆహ్వానం



# కేబినేట్ ఎజెండా ముందే లీక్

- కీలక అంశాలు సైతం ముందే వెల్లడి
- గతంలో ఇలా జరిగితే ఎన్టీఆర్ కేబినేట్ రద్దు చేశారు
- సమాచారం లీక్ అయితే అందుకు మంత్రులదే బాధ్యత
- కేబినేట్ భేటీలో సిఎం చంద్రబాబు సీరియస్ వార్నింగ్
- జలధార తదితర పథకాలపై ప్రచారం కల్పించాలని ఆదేశం



**అమరావతి, ప్రభాత సూర్య :** సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సచివాలయంలో జరిగిన కేబినెట్ సమావేశం దాదాపు 3 గంటలకు పైగా సాగింది. ఈ సమావేశంలో.. అమరావతికి ఆమోదంపై కేంద్రానికి, ప్రధాని మోడీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలపడంతో పాటు.. కీలక నిర్ణయాలకు ఆమోద ముద్ర వేసింది కేబినెట్..

7లో

## పదేళ్లలో తెలంగాణను ఆగం చేశారు

- ఇప్పుడేమో ఘనకార్యాలు చేసినట్లు బిల్డప్
- హరీష్ రావు వ్యాఖ్యలపై మండిపడ్డ జూపల్లి

2లో



## అన్నా.. నన్ను దేవుడే పంపిండు...

### మీతో కలిసి పని చేయమని చెప్పిండు

### ఎర్రవల్లిలో కెసిఆర్‌తో జీవన్ రెడ్డి భేటీ

- ఆప్యాయంగా ఆలింగనం చేసుకుని పలకరించిన కెసిఆర్
- తెలంగాణపై పట్టు కోల్పోయిన అధిష్ఠానం
- రేవంత్ చెప్పు చేతల్లో పిసిసి బంది
- పదవుల కోసం అయితే అధికార పార్టీ వీడుతానా
- 20న జగిత్యాలలో భారీ బహిరంగ సభ
- ముఖ్య అతిథిగా హాజరు కానున్న కెసిఆర్
- కెసిఆర్ సమక్షంలో గులాబీ కండువా కప్పుకోనున్న జీవన్
- శ్రీ మీడియాతో జీవన్ రెడ్డి వెల్లడి

7లో

## పేదల ప్రభుత్వంపై ప్రతిపక్షాల బురద రాజకీయం

### వారికంటిన బురదను మాకు అంటించే ప్రయత్నం

### సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**ఖమ్మం, ప్రభాత సూర్య :** ప్రతిపక్షానికి చెందిన కొంతమంది వారికి అంటిన బురదని అధికార పార్టీకీ, అధికార పార్టీ నాయకులకు

2లో

## తదుపరి డిజిపిగా సివి ఆనంద్ ?

### ప్రభుత్వ పరిశీలనలో ఆయన పేరు

**హైదరాబాద్,పభాత సూర్య :** తెలంగాణ రాష్ట్రానికి కొత్త పోలీస్ బాస్ నియామక ప్రక్రియ తుది దశకు చేరుకుంది.



2లో

# పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలపై కాంగ్రెస్ ఫోకస్

సమాలోచనలు చేసింది. ముఖ్యంగా పార్లమెంటు ప్రత్యేక సమావేశంలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. మహిళా బిల్లు, సీట్లు పెంపుదల వంటి రెండు అంశాలపై వ్యూహాత్మకంగా ఉండాలని నిర్ణయించారు. దేశ రాజధాని ఢిల్లీ ఇందిరాభవన్‌లో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీసమావేశం అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంది. కేంద్ర ప్రభుత్వం త్వరలో నిర్వహించనున్న పార్లమెంటు ప్రత్యేక సమావేశాల నేపథ్యంలో ప్రధాన ప్రతిపక్షంగా అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించేందుకు ఈ భేటీని ఏర్పాటు చేసినట్లు సమాచారం. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన ఈ కీలక సమావేశం ప్రారంభమైంది. ఈ భేటీకి కాంగ్రెస్ పార్టీకి చెందిన అగ్రనేతలు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు. అనారోగ్య కారణాల దృష్ట్యా సోనియా గాంధీ, సీనియర్ నేత పి. చిదంబరం వర్చువల్‌గా పాల్గొన్నారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్, జైరాం రమేశ్,

సల్మాన్ ఖుర్షీద్, అంబికా సోనీ, సచిన్ పైలట్, భూపేశ్ బగేల్ తదితరులు ప్రత్యక్షంగా హాజరయ్యారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖ్వీందర్ సింగ్ సుక్కు ఈ సమావేశంలో పాల్గొని తమ రాష్ట్రాల నివేదికలను సమర్పించారు. కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలను ప్రకటించిన నేపథ్యంలో కాంగ్రెస్ ప్రధానంగా ఈ క్రింది అంశాలపై తన వాణిని వినిపించాలని నిర్ణయించింది.

చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లుపై కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన వైఖరిని ఖరారు చేయనుంది. ఓబీసీ మహిళలకు ఉప కోటా కల్పించాలనే డిమాండ్‌పై కూడా చర్చించారు. 2026 తర్వాత జరగనున్న నియోజకవర్గాల పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలకు జరిగే అన్యాయంపై సీఎంలు రేవంత్ రెడ్డి, సిద్ధరామయ్య తమ వాదనలు వినిపించారు. అంతర్జాతీయంగా నెలకొన్న ఉద్రిక్తతలు, భారతదేశంపై వాటి ప్రభావం, భారత్ అనుసరిస్తున్న విదేశాంగ విధానంపై చర్చించారు. కేవలం మూడు రోజుల పాటు జరగనున్న పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం తీసుకురాబోయే బిల్లులను ఎలా అడ్డుకోవాలి లేదా చర్చలో ఎలా పైచేయి సాధించాలనే అంశంపై సభ్యులకు కాంగ్రెస్ అగ్రనేతలు దిశానిర్దేశం చేశారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని నరేంద్రమోదీ ప్రభుత్వం అనూహ్యంగా ప్రత్యేక సమావేశాలను పిలవడంతో ఈ అఖిల భేటీకి ప్రాధాన్యం సంతరించుకుంది. ముఖ్యంగా తెలంగాణ వంటి రాష్ట్రాల్లో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, పార్టీ బలోపేతంపై సీఎం రేవంత్‌రెడ్డి సీడబ్ల్యూసీ సమావేశంలో కీలక ప్రసంగం చేసే అవకాశం ఉంది. సీడబ్ల్యూసీ సమావేశంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు ఎన్నికల ప్రయోజనాల కోసమేనని చెప్పారు. ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం నుంచి అధికారికంగా ఎటువంటి ప్రతిపాదన కాంగ్రెస్ ముందుకు రాలేదని అన్నారు. మహిళా రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో జరిగిన సీడబ్ల్యూసీ సమావేశంలోనే మహిళా రిజర్వేషన్లపై స్పష్టతని ఇచ్చామని, కేంద్రాన్ని డిమాండ్ కూడా చేశామని ప్రస్తావించారు. వెస్ట్ బెంగాల్, తమిళనాడు ఎన్నికలు జరుగుతున్న వేళ హఠాత్తుగా మహిళా రిజర్వేషన్ల బిల్లు సవరణ , పునర్విభజన చట్టం సవరణ బిల్లులను తెరపైకి తీసుకువచ్చారని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికలు పూర్తయ్యాక అఖిలపక్ష సమావేశం పెట్టాలని పార్లమెంటులో ప్రతిపక్ష పార్టీలన్నీ కోరాయని గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం తమ ప్రయోజనాల కోసం ప్రయత్నం చేస్తుందని మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు.

## వివాదంలో మోనాలిసా పెళ్లి

సమస్యల్లో పడడంతో చర్చనీయాంశంగా మారింది. సోషల్ మీడియాలో వైరల్ అయిన మోనాలిసా, అనంతరం ఫర్మన్ ఖాన్ అనే వ్యక్తిని ప్రేమించి వివాహం చేసుకుంది. అయితే ఈ పెళ్లి చట్టబద్ధతపై అనుమానాలు వ్యక్తమవడంతో విచారణ ప్రారంభమైంది. జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ రంగంలోకి దిగి దర్యాప్తు చేపట్టగా, అసలు విషయం మోనాలిసా మైనర్ అని తేలింది. మహేశ్వర్ ప్రభుత్వ ఆసుపత్రి రికార్డుల ప్రకారం మోనాలిసా 2009 డిసెంబర్ 30న జన్మించినట్లు తేలింది. అంటే 2026 మార్చిలో వివాహం జరిగే సమయానికి ఆమె వయస్సు కేవలం 16 సంవత్సరాలు మాత్రమే. వివాహానికి కనీస వయస్సు లేకపోవడంతో, ఆమె భర్తపై పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. ఈ కేసులో మరో సంచలన అంశం కూడా బయటపడింది. పెళ్లి జరిపించేందుకు మోనాలిసా పుట్టిన తేదీని మారుస్తూ నకిలీ ధృవీకరణ పత్రాలు సృష్టించినట్లు దర్యాప్తులో తేలింది. 2008లో పుట్టినట్లు చూపిస్తూ తప్పుడు సర్టిఫికెట్ల ఆధారంగా కేరళలోని ఆలయంలో వివాహం నిర్వహించినట్లు అధికారులు గుర్తించారు. ఈ వ్యవహారంలో కొన్ని సంస్థల ప్రమేయం ఉన్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇది సాధారణ ప్రేమ వివాహం కాదని, ముందస్తుగా ప్రణాళికాబద్ధంగా చేసిన చర్యగా అధికారులు పరిశీలిస్తున్నారు. కేరళ నుంచి మధ్యప్రదేశ్ వరకు విస్తరించిన ఈ కేసును విచారణ బృందం కేవలం 72 గంటల్లోనే కీలకంగా ఛేదించింది. మహేశ్వర్ మున్సిపల్ అధికారులు ఇచ్చిన పాత జనన ధృవీకరణ పత్రాన్ని రద్దు చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. మోనాలిసా తల్లిదండ్రులు సమర్పించిన కుల ధృవీకరణ పత్రాల ద్వారా ఆమె షెడ్యూల్డ్ తెగకు చెందిన మైనర్ బాలిక అని కూడా నిర్ధారితమైంది.

# కవిత గురి పక్కా వ్యూహమేనా?

(మొదటి పేజీ తరువాయి)

మరోసారి తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఛాన్స్ ఇస్తారన్న టాక్ కూడా ఉంది. ఇటువంటి పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీకి ఎదురు వెళ్లడం కంటే.. గులాబీ పార్టీని నిర్వీర్యం చేస్తే తన పార్టీ బలోపేతం అవుతుందన్నది కవిత ఆలోచనగా తెలుస్తోంది.

**కుటుంబ పార్టీగా ముద్ర..**

గులాబీ పార్టీ ఓటమికి ప్రధాన కారణం కుటుంబ పార్టీగా ముద్ర. గత ఐదేళ్ల కెసిఆర్ పాలనలో ఎన్నో ప్రాజెక్టుల నిర్మాణం జరిగింది. సంక్షేమ పథకాలను సైతం అమలు చేశారు. కానీ కుటుంబ పాలన, అవినీతి ఆరోపణలు ఆ పార్టీని దెబ్బతీసాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి, సార్వత్రిక ఎన్నికల్లో దారుణ పరాజయం ఆ పార్టీని మరింత ప్రజల్లో బలహీనం పడేలా చేసింది. కెసిఆర్ ఫామ్ హౌస్ కే పరిమితం కావడం.. కేటీఆర్ తో పాటు హరీష్ రావు మధ్య విభేదాల పర్వం నడుస్తుండడంతో ఆ పార్టీ క్యాడర్ అయోమయంలో ఉంది. అందుకే టిఆర్ఎస్ను టార్గెట్ చేసుకుంటే ఆ పార్టీని క్రమేపి తాను హ్యాండ్ ఓవర్ చేసుకోవచ్చు అనేది కవిత ఆలోచనగా తెలుస్తోంది.

**క్షేత్రస్థాయిలో క్యాడర్**

గులాబీ పార్టీకి క్షేత్రస్థాయిలో క్యాడర్ ఉంది. బలమైన నాయకులు ఉన్నారు. కానీ వారంతా నిరుత్సాహంతో ఉన్నారు. అందుకే వారిని తమ వైపు తిప్పుకునేందుకు కవిత గట్టి ప్రణాళిక వేసుకున్నట్లు అర్థమవుతోంది. ప్రధానంగా కారు పార్టీలు అసంతృప్త నేతలను, నాయకత్వం కోసం వెతుకుతున్న కార్యకర్తలను చేరదీయడమే ప్రధాన పనిగా పెట్టుకున్నారు కవిత. ప్రస్తుతం టిఆర్ఎస్ పార్టీని బలహీన పరిస్థితినే తనకు ప్లస్ అవుతుందని ఒక అంచనా. అలా చేసుకుంటూ పోతే తన జోలికి రేవంత్ రారు. అటు బిజెపి సైతం క్షేత్రస్థాయిలో బలపడడం లేదు. అందుకే క్రమేపి పార్టీ బలాన్ని పెంచి 2033 ఎన్నికలను టార్గెట్గా పెట్టుకున్నారు కవిత. అందుకే అధికార పార్టీని కాదని విపక్ష గులాబీ పార్టీని టార్గెట్ చేసుకున్నారు.

**కొత్త పార్టీ ప్రకటనకు కసరత్తు..**

ఈనెల 24న కొత్త పార్టీ ప్రకటనపై కవిత కసరత్తు మొదలుపెట్టారు. ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. తన తెలంగాణ జాగృతిని తెలంగాణ ప్రజా జాగృతి పార్టీగా పెడతారని తెలుస్తోంది. అయితే దానికి సాంకేతిక అవరోధాలు ఎదురైతే పాత టిఆర్ఎస్ను పునరుద్ధరిస్తారని కూడా ఒక ప్రచారం ఉంది. అయితే ఎలా చూసుకున్న తన తండ్రి పార్టీ ఇప్పుడు ఆమె టార్గెట్. ఆ స్థానంలోకి వెళ్లి తెలంగాణ రాజకీయాల్లో పట్టు బిగించాలన్నది కవిత వ్యూహం. మరి అందులో ఎంతవరకు సక్సెస్ అవుతారో చూడాలి.

## తదుపరి డిజిపిగా సివి ఆనంద్ ?

1991వ బ్యాచ్‌కు చెందిన సీనియర్ ఐపీఎస్ అధికారి సి.వి. ఆనంద్ తెలంగాణ రాష్ట్ర తదుపరి పూర్తిస్థాయి డీజీపీగా బాధ్యతలు చేపట్టే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని సమాచారం. ప్రస్తుతం రాష్ట్రంలో ఇన్-చార్జ్ డీజీపీగా కొనసాగుతున్న బి. శివధర్ రెడ్డి ఈ నెల 31న పదవీ విరమణ చేయనుండటంతో, ఆ స్థానంలో శాశ్వత ప్రాతిపదికన కొత్త అధికారిని నియమించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఈ నియామకం కోసం రాష్ట్రం పంపిన ఐదుగురు అధికారుల జాబితాను పరిశీలించిన యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ , ముగ్గురు అధికారులతో కూడిన ప్యానెల్‌ను రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. ఆ జాబితాలో సి.వి. ఆనంద్‌తో పాటు కేంద్ర ఇంటలిజెన్స్ బ్యూరో స్పెషల్ డైరెక్టర్‌గా ఉన్న వినాయక ప్రభాకర్ ఆప్టే , తెలంగాణ జైళ్ల శాఖ డీజీగా ఉన్న సౌమ్య మిశ్రాల పేర్లు ఉన్నాయి. అయితే, ప్రస్తుత డీజీపీ శివధర్ రెడ్డి పేరు ఈ సిఫార్సు జాబితాలో లేకపోవడంతో ఆయన పదవీ విరమణ అనివార్యం కాగా, సీనియారిటీ , రాష్ట్రంలో సుదీర్ఘ కాలం వివిధ హోదాల్లో పనిచేసిన అనుభవం దృష్ట్యా సి.వి. ఆనంద్ పేరుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. గతంలో రెండుసార్లు డీజీపీ పదవికి ఆయన పేరు పరిశీలనలోకి వచ్చినప్పటికీ సాంకేతిక కారణాల వల్ల అవకాశం దక్కలేదు, కానీ ఈసారి సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం శాశ్వత ప్రాతిపదికన ఆయన నియమితులయ్యే అవకాశం ఉంది. ఈ నియామకానికి సంబంధించిన అధికారిక ఉత్తర్వులు ఈ నెల 14వ తేదీ తర్వాత వెలువడే సూచనలు కనిపిస్తున్నాయి. ఒకవేళ సి.వి. ఆనంద్ బాధ్యతలు చేపడితే, ఆయన పదవీ కాలం 2028 మే వరకు ఉంటుంది. మరోవైపు, మహిళా అధికారులకు కూడా ప్రాధాన్యత ఇస్తూ హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఒక మహిళా డీజీ స్థాయి అధికారిని నియమించాలని ప్రభుత్వం యోచిస్తోంది. హైకోర్టు ఆదేశాల ప్రకారం ఏప్రిల్ 13 నాటికి డీజీపీ నియామకంపై తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉండటంతో, త్వరలోనే రాష్ట్ర పోలీస్ శాఖలో ఈ కీలక మార్పు చోటుచేసుకోనుంది.

# పేదల ప్రభుత్వంపై ప్రతిపక్షాల బురద రాజకీయం



అంటించాలని చూస్తున్నారని ఎవరు ఎన్ని కారుకూతలు కూసినా భవిష్యత్తు లో ఇందిరమ్మ ప్రభుత్వంని ప్రజలు దీవించడానికి సిద్ధంగా ఉన్నారని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం నాడు ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం చేగొమ్మలో 1.52 కోట్లతో నిర్మించిన ప్యాక్స్ గోదాములను ప్రారంభించారు. అలాగే మండలంలో 191 మంది లబ్దిదారులకు మంజూరైన రూ. 58.58 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎవరు ఎన్ని అవాకులు చవాకులు పేలిన ఈ ప్రభుత్వం పేదవారికి అండగా ఉంటుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామని ధాన్యం కొన్న వారం రోజుల్లోనే రైతుల ఖాతాలో నగదు జమ చేస్తున్నామని తెలిపారు. రైతును రాజు చేయడమే ప్రభుత్వ ప్రధాన సంకల్పమని పేర్కొన్నారు. కేవలం నాలుగు నెలల్లోనే రూ. 20,670 కోట్ల మేర రుణమాఫీ చేసి చరిత్ర సృష్టించామని ఏడాదికి ఎకరానికి రూ. 12 వేలు అందిస్తూ, సన్న వడ్లకు రూ. 500 బోనస్ ఇస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కొత్త గా 3.80 లక్షల మందికి పాస్ పుస్తకాలను అందజేశామన్నారు. ధరణి తో రైతులు ఇబ్బందులు పడ్డారని దాన్ని బంగాళాఖాతంలో వేసి భూ భారతి తీసుకొచ్చామని తెలిపారు. అనంతరం వెంకటాపురంలో దేపంగి శ్రీకాంత్ నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో పాల్గొన్న మంత్రి.. అర్హులైన ప్రతి పేదవాడికి సొంతింటి కల నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. మంత్రి వెంట జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సీపీ సునీల్ దత్, మునిసిపల్ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత, పాలేరు ప్రత్యేక అధికారి రమేష్, ఆర్డీఓ శ్రీనివాస్, వ్యవసాయ అధికారి పుల్లయ్య, తహసీల్దార్ సైదులు, ఎంపీడీఓ, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రారంభోత్సవానికి రెడీ అవుతున్న భోగాపురం

(మొదటి పేజీ తరువాయి)

**విశాఖపట్నం,ప్రభాత సూర్య :** ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల కల, ఏపీ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారైంది. జూలై మొదటి వారంలో ఈ విమానాశ్రయం ప్రారంభం కానుండటంతో ఉత్తరాంధ్ర రూపురేఖలు మారిపోనున్నాయి. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం పనులు తుది దశకు చేరుకున్నాయి. జూలై 5వ తేదీ లేదా 8వ తేదీన ఈ విమానాశ్రయాన్ని ప్రారంభించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్ణయించారు. ఈ విమానాశ్రయ ప్రారంభోత్సవానికి రావాల్సిందిగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఇప్పటికే ఆహ్వానం పంపారు. మోదీ షెడ్యూల్ ఆధారంగా జూలై 5వ తేదీ లేదా 8వ తేదీల్లో ఒకటి ఖరారు కానుంది. జూన్ 30వ తేదీ కల్లా మిగిలిన అన్ని పనులను పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం అదనపు సిబ్బందిని మోహరించి రాత్రింబవళ్లు పనులు కొనసాగిస్తున్నారు. అంతర్జాతీయ విమానాల రాకపోకల కోసం అవసరమైన ఇమ్మిగ్రేషన్ స్టేటస్ నోటిఫికేషన్‌ను త్వరగా పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే ఈ విమానాశ్రయాన్ని కస్టమ్స్ ఎయిర్‌పోర్ట్‌గా కేంద్రం నోటిఫై చేసింది.

విమానాశ్రయానికి వెళ్లే ప్రయాణికులకు ట్రాఫిక్ కష్టాలు లేకుండా ప్రభుత్వం భారీ ప్రణాళికలు సిద్ధం చేసింది. విశాఖపట్నం నుంచి భోగాపురం వెళ్లే మార్గంలో అత్యంత రద్దీగా ఉండే ఆనందపురం జంక్షన్ వద్ద ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడానికి ఫ్లై ఓవర్ అలైన్‌మెంట్‌ను ఖరారు చేశారు. దీనికి సంబంధించిన డీపీఆర్ 45 రోజుల్లో సిద్ధం కానుంది. భోగాపురం వరకు మెట్రో సౌకర్యాన్ని కల్పించేందుకు సంస్థ సవరించిన డీపీఆర్‌ను సిద్ధం చేస్తోంది. ఇది డబుల్ డెక్కర్ మోడల్‌లో ఉండబోతోంది (కింద రోడ్డు, పైన మెట్రో). విశాఖ స్టీల్ ప్లాంట్ నుంచి భోగాపురం వరకు ఈ కారిడార్ విస్తరించనుంది. రోడ్ నంబర్ 12, 14 పనుల కోసం అటవీ, రక్షణ శాఖల అనుమతులను వేగవంతం చేశారు. తీర ప్రాంతం వెంట విశాఖను భోగాపురంతో కలిపే ప్రత్యేక కోస్టల్ కారిడార్ పనులు కూడా ఊపందుకున్నాయి. భోగాపురం ఎయిరోసిటీ, ఐటీ హబ్స్, లాజిస్టిక్ పార్కుల వల్ల ఈ ప్రాంతంలో వేలాది మందికి ఉపాధి లభించనుంది. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఈ విమానాశ్రయం వల్ల ఉత్తరాంధ్రలోని పర్యాటక ప్రాంతాలకు అంతర్జాతీయ గుర్తింపు లభిస్తుంది. ఫార్మా, మత్స్య పరిశ్రమల ఎగుమతులకు ఈ విమానాశ్రయం కేంద్ర బిందువుగా మారనుంది. భోగాపురం ఎయిర్ పోర్టు, మూలపేట గ్రీన్ ఫీల్డ్ పోర్టు త్వరలో పూర్తవుతాయని కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు వ్యాఖ్యానించారు. కేంద్రప్రభుత్వ సహకారంతో ఏపీ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. భోగాపురం ఎయిర్ పోర్టు జూలై మొదటి వారంలో ప్రారంభించాటానికి చర్యలు చేపట్టామని తెలిపారు. ఉత్తరాంధ్ర ప్రాంతానికి ఇదో మైలు రాయని ఉద్ఘాటించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేతుల మీదుగా భోగాపురం ఎయిర్ పోర్టు ప్రారంభించటానికి ప్రయత్నిస్తున్నామని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

## నేడు ఇస్లామాబాద్‌లో శాంతి చర్చలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వ భవనాలు, కీలక రహదారి మార్గాల వద్ద భద్రతా బలగాలు పహారా కాస్తున్నాయి. రాజధానిలోని రెడ్‌జోన్ చుట్టూ కట్టుదిట్టమైన భద్రత కొనసాగుతోంది. అక్కడ పరిమిత సంఖ్యలోనే జనసంచారం కనిపిస్తోంది. ఇస్లామాబాద్‌లో దేశ పార్లమెంట్, కీలక ప్రభుత్వ కార్యాలయాలు, లగ్జరీ హోటళ్లు, ఎంబసీలు, విదేశీ సంస్థల కార్యాలయాలున్న ప్రాంతాన్ని రెడ్‌జోన్‌గా పిలుస్తారు. ఈ చర్చల నేపథ్యంలో గురువారం, శుక్రవారం ఇస్లామాబాద్‌లో సెలవు ప్రకటించారు. దుకాణాలు మూతపడ్డాయి. తమ మధ్యవర్తిత్వంతోనే రెండు వారాల పాటు కాల్పుల విరమణ జరిగిందని చెప్పిన పాకిస్థాన్ (ఖజీతిబబిజీని).. ఇప్పుడు ఇరుదేశాల మధ్య శాంతిచర్చలకు ఆతిథ్యం ఇస్తోంది. ఉపాధ్యక్షుడు జేడీవాన్స్ నేతృత్వంలోని బృందం అమెరికా తరఫున చర్చల్లో పాల్గొననున్నట్లు తెలుస్తోంది. ఇక ఇరాన్ వైపు నుంచి విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ, పార్లమెంట్ స్పీకర్ ఘాలిబాఫ్ పాక్ బయల్దేరారంటూ అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఈ వార్తలను ఇరాన్ ఖండించింది. వారిద్దరూ తమ రాజధాని టెహ్రాన్‌లోనే ఉన్నారని చెప్పింది. ఒకవేళ చర్చలంటూ జరిగితే.. హర్మూజ్‌పై నియంత్రణ, తమ దేశంపై ఉన్న ఆంక్షల నుంచి ఉపశమనం, తన మిత్రపక్షాలపై దాడులు చేయకూడదంటూ 10 పాయింట్ల డిమాండ్ల పైనే ఇరాన్ పట్టుబట్టే అవకాశం ఉంది. ఇక, లెబనాన్‌లోని ఇరాన్ మిత్రపక్షం హెజ్‌బొల్లా గ్రూప్‌పై ఇజ్రాయెల్ దాడులు మాత్రం ఆగడం లేదు. సీజ్‌÷ర్ ప్రకటన తర్వాతే అక్కడ మారణహోమం సృష్టించింది. అమెరికా-ఇరాన్ మధ్య ఉన్న అపనమ్మకం, ఇజ్రాయెల్ దూకుడు కారణంగా ఈ చర్చల్లో పురోగతిని ఆశించలేమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## పదేళ్లలో తెలంగాణను ఆగం చేశారు

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్: గత ప్రభుత్వ నాయకులకు సరైన ఆలోచన, అవగాహన లేక రాష్ట్రానికి తీవ్ర నష్టం చేశారని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆరోపించారు. నీళ్లు లేని చోట మాత్రం పదేళ్లలో అనేక ప్రాజెక్టులు కట్టారని విమర్శించారు. కాళేశ్వరం ఇందుకు నిదర్శనమని అన్నారు. పలమూరులో పదేళ్లుగా ఒక్క పని చేయలేదని అన్నారు. బీఆర్ఎస్ పార్టీకి ధనిక రాష్ట్రం అప్పగిస్తే, రూ.8 లక్షల కోట్లు ఎందుకు అప్పు చేశారని విమర్శించారు. పాలమూరు ప్రాజెక్టు కాలువలకు ఇంకా అనుమతే రాలేదన్న జూపల్లి.. పాలమూరు ప్రాజెక్టుపై రాజకీయాలు చేస్తోంది మీరా? మేమా? అని నిలదీశారు. పాలమూరు ప్రాజెక్టును 80శాతం పూర్తి చేశామని అబద్దాలు చెబుతున్నారని మండిపడ్డారు. అబద్దాలతోనే పాలన చేశారని, ప్రజలను మోసం చేశారని అన్నారు. హరీష్ వ్యాఖ్యలపై మంత్రి మండిపడ్డారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పనులు 80 శాతం పూర్తయ్యాయని హరీశ్‌రావు చెబుతున్న మాటల్లో ఏమాత్రం వాస్తవం లేదని మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. రూ.80 వేల కోట్ల అంచనా వ్యయం ఉన్న ప్రాజెక్టులో కేవలం రూ.25 వేల కోట్లు ఖర్చు చేసి 80 శాతం పనులు ఎలా పూర్తి చేశారని నిలదీశారు. కనీసం కాలువల నిర్మాణం పూర్తి చేయలేదని, భూసేకరణ చేపట్టలేదని, పరిపాలనా అనుమతులు కూడా లేవని విమర్శించారు. ఎన్నికల ముందు హడావుడిగా పంపులు ఆన్ చేసి ప్రజలను వంచించారు తప్ప, ఒక్క ఎకరాకైనా నీళ్లు ఇచ్చారా? అని ప్రశ్నించారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం పాలమూరుపై రూ. 7 వేల కోట్లు ఖర్చు చేస్తే, ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు రూ. 8,300 కోట్లు వెచ్చించాయని గుర్తు చేశారు. గొల్లపల్లి రిజర్వాయర్ భూసేకరణలో భాగంగా 2.5 శాతం మంది రైతులకు మాత్రమే నష్టం వాటిల్లుతోందనని... కానీ 97.5 శాతం మంది రైతులకు ప్రయోజనం చేకూరుతోందని తెలిపారు.

## గ్రామంలో నిరూపయోగంగా వున్న నీటితోట్లు పటించుకోని

# గ్రామపంచాయతి, సంబంధిత అధికారులు

## చిరుమర్తి లో కనబడుతున్న అధికారుల నిర్లక్ష్యం



**ప్రభాత సూర్య మాడుగుల పల్లి (ఏప్రిల్ 10) ప్రతినిధి :** మాడుగుల పల్లి మండలం చిరుమర్తి గ్రామం లో మూగ జీవలైన పశువుల కోసం ఏర్పాటు చేసిన నీటి తోట్లు నేడు అలంకరప్రయంగా దర్శనమిస్తునాయి యండలు మండుతున్న వేల పశువుల దహన్ని తీర్చానికి ప్రభుత్వం లక్షల రూపాయలు ఖర్చు పేటి తోట్లను నిర్మించినప్పటికి వాటిలో నిరులేక పశువుల దాహం తిరక పశువులను పోసిస్తునవారు ఎంతో ఇబందులు పడుతున్నారు. నిరూపయోగంగా మారిన పశువుల తోట్లు గ్రామం లో నిర్మించిన పశువుల తోట్లు పిచ్చిమొక్కలు చెత్త చేదరం తో దర్శనమిస్తున్నాయి అధికారుల పర్యవేక్షణ లోపం గ్రామపంచాయతీ పాటించుకోకపోవడంతో నిరూపయో గంగా మారాయి పశువులు మేతకు వెళ్లి తిరిగి వచ్చేటప్పుడు నీళ్లు తాగాలని నీటి తొట్ల దగ్గరికి వెళ్ళగా తాగడానికి గుక్కెడు నీళ్లు దొరకని పరిస్థితి.

**చిరుమర్తి గ్రామ ప్రజల ఆవేదన**

ప్రభుత్వం నిధులు ఇచ్చి తొట్లు కడితే సరిపోదు గ్రామపంచాయతీల ఆధ్వర్యంలో తోట్లలో నీళ్లు నింపుతున్నారా లేదా చూసుకోవాల్సిన కనీస బాధ్యత సర్పంచి పై గ్రామ కార్యదర్శి పై ఉంటుంది. నీరు లేక మూగజీవాలు మైళ్ల దూరం వెళ్లి వాగులు వంకలు వెతుక్కోవాల్సిన పరిస్థితి వస్తుందని రైతులు ఆవేదనవ్యక్త చేస్తున్నారు. ఎండల్ల తీవ్రత పెరుగుతున్నావేల గ్రామపంచాయతీ మరియు సంబంధిత అధికారులు స్పందించి నిరూపయోగంగా వున్న నీటి తోట్లను తక్షణమే శుభ్రంచేసి వాటిలో నిరంతరం నీరు ఉండేలా ఉండాలని మూగజీవలా దహన్నితీర్చాలని గ్రామస్తులు ఆవేదన వక్తంచేస్తున్నారు.

# అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న జగదీశ్వర్ గౌడ్..



శేరిలింగంపల్లి ప్రభాత సూర్య : టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ “ఎడ్యుకేట్ , ఎగిటెట్, ఆర్గనైజ్” అనే మంత్రం కేవలం మాటలు మాత్రమే కాకుండా, అది ఒక శక్తివంతమైన ఉద్యమం మరియు తరతరాలకు స్ఫూర్తినిచ్చే జీవన విధానం అని పేర్కొన్నారు.శుక్రవారం రోజు మియాపూర్ డివిజన్‌లోని మియాపూర్ బస్ డిపో వద్ద నిర్వహించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షులు చెన్నయ్య, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కేవలం ఒక నాయకుడు మాత్రమే కాకుండా, ఒక మహా విప్లవకారుడు, అణగారిన వర్గాల ఆశాకిరణం, సమానత్వానికి ప్రతీక అని అన్నారు. ఆయన ఆశయాలు, ఆలోచనలు నేటికీ సమాజానికి దిశానిర్దేశం చేస్తున్నాయని, ఆయన కలల భారతదేశాన్ని నిర్మించడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు.అదనంగా, అంబేద్కర్ జీవితం మనకు ఒక గొప్ప సందేశాన్ని ఇస్తుందని, ఎలాంటి కష్టాలు, అణచివేతలు ఎదురైనా సంకల్పం మరియు విద్యతో సమాజంలో మార్పు సాధ్యమని ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో సామ్రాట్, కోటేశ్వరరావు, కావూరి ప్రసాద్, మన్నేపల్లి సాంబశివరావు, యలమంచి ఉదయ్ కిరణ్, కట్ల శేఖర్ రెడ్డి, తాండ్ర రాంచందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాకీర్, నరేందర్ ముదిరాజ్, రవికుమార్ గౌడ్, దివాకర్ రెడ్డి, నర్సింగ్ రావు, శామ్యూల్, కృష్ణ,వంశీ ,రాజేష్,చారి తదితరులు పాల్గొన్నారు.

## సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ శేరిలింగంపల్లి జోనల్

# కమిషనర్ హేమంత్ బోర్ఖడే సమీక్ష..

### అభివృద్ధి పనుల వేగవంతానికి ఆదేశాలు..




**సైబరాబాద్ ప్రభాత సూర్య :** సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడే ఐఏఎస్ శుక్రవారం అన్ని విభాగాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జోన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న పనులు, 99 రోజుల ప్రణాళిక లక్ష్యాలపై దిశానిర్దేశం చేశారు.ముఖ్యమైన నిర్ణయాలుఇంజనీరింగ్ విభాగం 50 శాతానికి పైగా పూర్తయిన పనులను 99 రోజుల ప్రణాళికలోగా పూర్తి చేయాలి. రోడ్లపై గుంతలను గుర్తించి ప్రతి 15 రోజులకోసారి నివేదిక ఇవ్వాలి. ఏప్రిల్ 15 లోగా పూడికతీత పనులు పూర్తి కావాలి.పార్కులు, క్రీడలు అమీన్‌పూర్ పార్కు పనుల ఆవశ్యకతను తనిఖీ చేయాలి. ఏప్రిల్ నెలాఖరులోగా క్రీడల అభివృద్ధి పనులను గడువులోగా పూర్తి చేయాలి. కొత్త స్టేడియాల కోసం ఖాళీ స్థలాలను గుర్తించి సోమవారంలోగా వివరాలు ఇవ్వాలి.టౌన్ ప్లానింగ్: పటాన్‌చెరు పరిధిలోని పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి. ఖాజాగూడలోని ఎం.జె.ఆర్ బిల్డింగ్ సెల్లార్ స్ట్రక్చరల్ అనాలిసిస్ కోసం జె ఎన్ టి యు అధికారులకు లేఖ రాయాలని ఆదేశించారు.జంక్షన్ల అభివృద్ధి: ఫుట్‌పాత్‌లు, మీడియన్ పెయింటింగ్ పనులకు సంబంధించి సర్కిల్ వారీగా ప్రతిపాదనలను సోమవారంలోగా సిద్ధం చేయాలి.ట్రాఫిక్ , నీటి నిల్వ సమస్యలు: ట్రాఫిక్ పోలీసులు గుర్తించిన 18 నీటి నిల్వ పాయింట్ల వద్ద శాశ్వత పరిష్కారాలు చూపాలి. సాధ్యం కాని చోట తాత్కాలిక చర్యలు చేపట్టాలి.ఫర్యాదుల పరిష్కారం (గ్రివెన్సెస్): ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి. ముఖ్యంగా టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ విభాగాల ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి వారానికోసారి సమీక్షించనున్నారు.అభివృద్ధి పనుల్లో జాప్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా పని చేయాలని హేమంత్ బోర్ఖడే ఐఏఎస్‌అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో ఉప కమిషనర్ ఎస్ఈ విభాగాల అధికారులు హాజరయ్యారు.



## గ్రామ గ్రామాన ఎస్సీ జాబితాపై అవగాహన కల్పిస్తున్న రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక

### రేవంత్ సర్కార్ రజకుల సంక్షేమం కోసం పాటుపడాలి ? కేతూరి శివన్న

### చంద్రస్పల్లి గ్రామ అధ్యక్షులుగా సి.అంజనేయులు నియామకం

**మహబూబ్నగర్, ఏప్రిల్ 10(ప్రభాత సూర్య):** తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి ఏర్పడి 9 సం.లు కావస్తున్నా రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి తిరిగి ఎస్సీ రిజర్వేషన్ పై అవగాహన కల్పిస్తు దాని ఆవశ్యకతను వివరిస్తున్న రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక. మహబూబ్నగర్ జిల్లా కోయిల్ కొండ మండలం చంద్రస్పల్లి గ్రామంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా అధ్యక్షులు కేతూరి శివన్న అధ్యక్షతన శుక్రవారం ఏర్పాటు చేసిన గ్రామ నూతన కమిటీ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, రాష్ట్ర నాయకులు కొంకటి లక్ష్మణ్ , జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ సతీష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సిహెచ్ రాజు హాజరయ్యారు. జిల్లా అధ్యక్షులు కేతూరి శివన్న మాట్లాడుతూ 2016 లో రేవంత్ రెడ్డి రజకుల సంక్షేమం కోసం అసెంబ్లీలో మాట్లాడారు కానీ నేడు ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వారు మాటను నిలబెట్టుకోవాలి కోరారు. చంద్రస్పల్లి గ్రామ నూతన కమిటీ ఎన్నికల్లో భాగంగా గ్రామ అధ్యక్షులు సి.అంజిలయ్య , ఉపాధ్యక్షులుగా రవీందర్, ప్రధాన కార్యదర్శిగా రామచంద్రయ్య, సంయుక్త కార్యదర్శిగా తిరుపతయ్య , కోశాధికారిగా వెంకట్ రాములు, కార్యవర్గ సభ్యులుగా వెంకటయ్య , శ్రీను , బాల్ కిష్టయ్య లను నియమిస్తూ నియామక పత్రాలు అందజేసిన రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, జిల్లా అధ్యక్షులు కేతూరి శివన్న. ఈసందర్భంగా నూతన సభ్యులు మాట్లాడుతూ మాపై నమ్మకంతో అప్పజెప్పిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తామని వారన్నారు.నూతన సభ్యులకు జిల్లా కమిటీ శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్మపూర్ సి.సతీష్ ఉద్యోగస్తుడు , మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే ఉత్సవకమిటీ కన్వినర్‌గా పల్లగొర్ల మోదీరాందేవ్



**భువనగిరి, ఏప్రిల్ 10(ప్రభాత సూర్య):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్గా మాజీ ఎంపీ విహెచ్ హనుమంతరావు, వైస్ చైర్మన్ లను, కన్వినర్ గా పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్ ను నియమిస్తూ శుక్రవారం జీవో 174 జారీ చేయడం జరిగింది .ప్రభుత్వం వారు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే మహనీయుని కమిటీలో చోటుదక్కడం అదృష్టంగా భావిస్తున్నాను 16 సంవత్సరాలుగా విద్యార్థుల హక్కుల కోసం తెలంగాణ ఉద్యమంలో అలుపెరగని పోరాటం చేసినందుకుగాను గుర్తించి కన్వినర్ గా బాధ్యతలు ఇచ్చిన ప్రభుత్వానికి, బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ ఎంపీ ఆర్ కృష్ణయ్య కు ప్రత్యేక ధన్యవాదాలు పాదాభివందనాలు తెలియజేశారు. బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్,బీసీ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ర్యాగ అరుణ్, పూలే కమిటీ చైర్మన్ వి.హెచ్ హనుమంతరావు కు సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. 11వ తేదీన రవీంద్రభారతిలో, జిల్లా కేంద్రాలతో పాటు మండల, గ్రామ గ్రామ పెద్ద ఎత్తున పాల్గొని ఉత్సవాన్ని విజయవంతం చేయాలన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక మహిళా ఉపాధ్యక్షురాలుగా విజయ్ కుమారి

### జిల్లా కార్యదర్శిగా వెంకట చైతన్య,

### జిల్లా గౌరవ సలహాదారుడుగా పెళ్లూరి విజయ్ కుమార్







**ఖమ్మం( ప్రభాత సూర్య ప్రతినిధి ):** తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలుగా ఆవా విజయ్ కుమారి ని జిల్లా గౌరవ సలహాదారుడుగా పెళ్లూరి విజయ్ కుమార్ జిల్లా కార్యదర్శిగా వెంకట చైతన్య ని నియమించినట్లు తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు బట్టు రాజేందర్ ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేనిఫెస్టోలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను త్వరగా చట్టబద్ధత కమిటీతో అమలు చేయాలని ఉద్యమకారులకు గుర్తింపు కార్డు ఇవ్వాలని కోరారు.

## మహాత్మ జ్యోతి బాపులే 199వ జయంతి ఉత్సవ కమిటీ కో కన్వీనర్ జాజుల లింగంగౌడ్



**ప్రభాత సూర్య మాదుగుల పల్లి (ఏప్రిల్ 10)ప్రతినిధి :** ప్రతి సంవత్సరం ఏప్రిల్ 11న రాష్ట్ర ప్రభుత్వం హైద్రాబాద్ లోని రవీంద్ర భారతిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే సంఘ సంస్కర్త,సామాజిక విప్లవ కారుడు మహాత్మా జ్యోతి బాపులే జయంతి ఉత్సవ కమిటీ కో కన్వీనర్ గా బీసీ సంఘం రాష్ట్ర నాయకులు జాజుల లింగంగౌడ్ నియామకం జరిగింది.ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నన్ను రాష్ట్ర ఉత్సవ కమిటీ కో కన్వీనర్ గా నియమించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారికి,టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఉత్సవ కమిటీ చైర్మన్ వి.హనుమంతరావు బీసీ జేఏసీ ఛైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ ధన్యవాదాలు తెలియజేశారు.

## మున్సిపల్ జవాన్ల పనితీరు, పారిశుద్ధ్య పనులపై సమీక్ష సమావేశ నిర్వహించిన మున్సిపల్ చైర్మన్



**మిర్యాలగూడ ఏప్రిల్ 10:- (ప్రభాత సూర్య):** మిర్యాలగూడ మున్సిపల్ కార్యాలయం సమీపంలో మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధ బాలకృష్ణ శుక్రవారం తెల్లవారుజామున పట్టణంలోని వివిధ వార్డుల మున్సిపల్ జవాన్లను కలుసుకుని, వారి పనితీరు, సమస్యలపై ప్రత్యక్షంగా సమీక్ష నిర్వహించారు.పట్టణ పరిశుభ్రత, పచ్చదనం, పారిశుధ్యం, చెత్త సేకరణ విధానం, డ్రైనేజీ నిర్వహణ కీలక అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. ప్రతి వార్డులో శుభ్రత పనులు సమయానికి జరుగుతున్నాయా లేదా అనే విషయాన్ని తెలుసుకుంటూ పనుల్లో ఉన్న లోపాలను సరిదిద్దాలని సూచించారు. మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, అవసర సౌకర్యాల గురించి తెలుసుకుని, వారికి అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.మిర్యాలగూడ పట్టణాన్ని మరింత శుభ్రంగా, పచ్చగా, ఆరోగ్యకరంగా తీర్చిదిద్దేందుకు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

## శ్రీ బాలాజీ బేకరీ స్వీట్స్ షాప్ ను ప్రారంభించిన మద్దులపల్లి మార్కెట్ చైర్మన్ హరినాథ్ బాబు



**ఖమ్మం( ప్రభాత సూర్య ప్రతినిధి):** ఖమ్మం జిల్లా ఎదులాపురం మున్సిపాలిటీ 13వ వార్డు వెంకటగిరి సర్కిల్ వద్ద శ్రీ బాలాజీ బెంగళూరు అయ్యంగార్ బేకరీ స్వీట్స్ షాప్ ని మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న ఎదులాపురం మున్సిపాలిటీలో బాలాజీ స్వీట్స్ కస్టమర్లకు నాణ్యమైన స్వీట్లు అందించి మంచి పేరు తెచ్చుకోవాలని కోరారు. స్వీట్ షాప్ యజమాని వేమిశెట్టి పవన్ బాలాజీ ని అభినందించారు.ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు వేమిశెట్టి కృష్ణారావు చిరంజిత్ హేమంత్ వశ్వేశ్వరావు శ్రీనివాసరావు ఎదులాపురం 13వ వార్డు కౌన్సిలర్ బైరు కోటేశ్వరరావు మైనార్టీ నాయకులు షేక్ నజీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబం సంబంధించిన ఏడవ తరగతి విద్యార్థికి సంఘమిత్ర సేవా సమితి ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం ...

**ఆలేరు ఏప్రిల్ 10 ప్రభాత సూర్య:** ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో ప్రగతి స్కూల్ లో 7వ తరగతి చదువుతున్న బి.అక్షయ. పేదరికంతో ఫీజు కట్టలేని పరిస్థితిని తెలుసుకొని తన చదువు ఆగిపోవద్దని ఉద్దేశంతో 8వ వార్డు కౌన్సిలర్ సంఘమిత్ర సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొట్ల సంపత్ విద్యార్థిని ఫీజును చెల్లించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థిని కృతజ్ఞతలు తెలియజేశారు చదువులో విద్యార్థినికి సహకరిస్తున్న స్కూలు యాజమాన్యానికి సంపత్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కంతుల శంకర్. పట్టణ ఆర్గనైజింగ్ సెక్రటరీ వడ్డేమాన్ నరేందర్. మరియు బింగి భాను కటకం నవీన్ సుంకరి సృజన్ తదితరులు పాల్గొన్నారు



# సామాజిక సంస్కరణల పితామహుడు జ్యోతిబా పూలే

**సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 10(ప్రభాత సూర్య):** జ్యోతిరావు పూలే 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్రలో గోవిందరావు చిన్నాబాయి దంపతులకు జన్మించాడు వెలుగును సూచిస్తూ అతని తల్లిదండ్రులు అతనికి జ్యోతి అనే పేరు పెట్టారు. ఆ రోజుల్లోనే కుమారునికి చదువు చెప్పించాలనే ఆలోచన తండ్రి గోవిందరావుకి కలిగింది.అయితే బ్రాహ్మణేతరులకు విద్య నేర్పే సంప్రదాయం ఆనాడు లేదు దింతో పూలే తండ్రి తన కుమారుడికి విద్యా నేర్పించడానికి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు.తండ్రి పట్టుదలతో పూలే క్రమంగా మరాఠీ భాష పై పట్టు సాధించారు.పగలు తండ్రికి పనిలో సహాయపడుతు రాత్రిళ్లు గుడ్డి దీపం వెలుగులో చదువుకునేవాడు,క్రమంగా ఆయన ఇంగ్లీష్ భాషపై కూడా పట్టు సంపాదించాడు.నాటి ఆచారాల ప్రకారం ఆయనకు 13 ఏళ్ళకే వివాహం జరిపించారు. వధువు పుణె వద్ద ఉన్న కవాడీ గ్రామానికి చెందిన సావిత్రిబాయి పెళ్లి సమయానికి ఆమె వయస్సు ఎనిమిదేళ్లు.నిమ్న వర్గాల బాలికల కోసం పూలే పాఠశాల స్థాపించినప్పుడు ఆయన ఉపాధ్యాయునిలు దొరక్క ఇబ్బంది పడుతున్నాడని గమనించిన ఆమె తను స్వయంగా ఉపాధ్యాయురాలిగా మారారు.అప్పట్లో మహారాష్ట్ర లో వచ్చిన కరువు కాటకాలల్లో ఆమె చేసిన సేవలు అపూర్వం. రాష్ట్రంలో ప్లేగువ్యాధి ప్రబలిన రోజుల్లో రోగులకు సేవ చేస్తూ ఆ ప్లేగు వ్యాధికే ఆయె బలయ్యారు. జ్యోతిరావ్ పూలే జీవితంలో జరిగిన ఓ ఘటన ఆయన జీవన గమనాన్ని మార్చేసింది ఓ బ్రాహ్మణ స్నేహితుని ఆహ్వానాన్ని మన్నించి వివాహానికి వెళ్లిన పులేకి ఊరేగింపులో బ్రాహ్మణులు తప్ప ఎవరు ఉండకూడదన్న మాటలు సూలల్లా తాకాయి. అది వర్ణవ్యవస్థ పై ఆయన తిరుగుబాటుకు నాదిగా మారింది. శూద్రులు పడుతున్న బాధలు ఎదుర్కొంటున్న అవమానాల నుంచి వారిని విముక్తి చేయాలని పూలే సంకల్పించారు.తాను బ్రాహ్మణికానికి వ్యతిరేకం కానీ బ్రాహ్మణులకు కాదని ప్రకటించి అగ్రవర్ణాలకు వ్యతిరేకంగా జ్యోతిరావుపూలే పోరాటం చేశారు. విద్యా ద్వారానే నిమ్న వర్గాలకు అణచివేత నుంచి విముక్తి



లభిస్తుందన్న దృఢ విశ్వాసంతో ఆయన వారి విద్యా వ్యాప్తి కోసం కృషి చేశారు. విద్యా సంస్థల స్థాపనకు సహృదయులైన విదేశీయుల నుంచి సైతం విరాళాలు సేకరించేవారు. ఆయన సేవలకు విదేశాలలో కూడా ప్రచారం లభించడంతో బ్రిటిష్ ప్రభుత్వం 1852లో పూణే కళాశాల ప్రిన్సిపాల్ చేతుల మీదుగా ఆయనను సన్మానించింది. ఒకానొక సమయంలో అగ్రవర్ణాల వారు ఆయన పేరు ప్రఖ్యాతులు చూసి ఓర్వలేక ఆయనను హత్య చేయించడానికి కూడా ప్రయత్నించారు. అయితే వాటన్నింటి నుంచి ఆయన విజయవంతంగా బయటపడ్డారు.ఆ రోజుల్లోనే ఆయన సతీసహగమనం రూపుమాపడానికి కృషి చేశారు. వితంతు వివాహాలను ప్రోత్సహించారు ఆయనను ఆదర్శంగా తీసుకొని తరువాత కాలంలో ఆంధ్ర రాష్ట్రంలో కందుకూరి వీరేశలింగం,ఉన్నవ లక్ష్మీనారాయణ లాంటివారు వితంతు వివాహాలను జరిపించారు. వితంతువుల కోసం పూలే ఒక శరణాలయం కూడా స్థాపించారు. దేశంలోని విద్యారంగ పరిస్థితులను పరిశీలించేందుకు బ్రిటిష్ ప్రభుత్వం 1882లో ఇండియన్ ఎడ్యుకేషన్ కమిషన్ నునియమించింది.దాని అధ్యక్షుడు హంటర్ పేరిట. హంటర్ కమిషన్ గా పేరుపొందింది. పూలే ఆ కమిషన్ ముందుకు వెళ్లి తన వాదన వినిపించారు.రైతుల నుంచి పన్నులు వసూలు చేస్తున్న ప్రభుత్వం ఆ డబ్బును కేవలం అగ్రవర్ణాల చదువు కోసం మాత్రమే ఖర్చు పెడుతోందని విశ్వవిద్యాలయాలు అగ్రవర్ణాల వారికి మాత్రమే అందుబాటులో ఉన్నాయని ఆరోపించారు.బ్రాహ్మణ పురోహితులు లేకుండా ఆత్మ సాక్షిగా,పెద్దల సాక్షిగా,నిరాడంబరంగా దండలు మార్చుకొని పెళ్లి చేసుకునే పద్ధతిని ఆరోజుల్లోనే ప్రవేశపెట్టిన మానవతావాది జ్యోతిరావ్ పూలే.జ్యోతిరావ్ పూలే రాసిన పుస్తకాలన్నీ సమాజ అభివృద్ధికి దోహదపడ్డాయి. ఆయన రచనల్లో ముఖ్యమైనవి గులాంగిరి అమెరికాలో బానిసత్వాన్ని రద్దు చేసిన లింకన్ తో ఉత్తేజితుడై ఆయన గులాంగిరి ని రచించారు.శాస్త్రాలు,పురాణాల్లో పేర్కొన్న విషయాల గురించి ముఖ్యంగా అవతారాల గురించి జ్యోతిభా దీనిలో తీవ్రంగా చర్చించి బ్రాహ్మణుల మీద తిరుగుబాటు జెండా ఎగురవేశారు. జ్యోతిబాపూలే జీవితం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ లాంటి అనేక మందికి ఆదర్శంగా నిలిచింది.

పూలే గడిపిన సాధారణ జీవితం సత్యనిష్టగరిష్టత అహింసాయుత విధానాలు సత్యాగ్రహం మార్గాలు తనను ఎంతో ప్రభావితం చేశాయని గాంధీజీ తన ఆత్మకథలో రాసుకున్నారు. దీన్నిబట్టి పూలే ప్రభావం ఆయనపై ఎంతగా ఉందో తెలుసుకోవచ్చు. విశ్వవిద్యాలయాల్లో కుల రక్కసి విజృంభిస్తున్న నేపథ్యంలో జ్యోతిరావు పూలే బోధనలు, రచనల అవసరం సమాజానికి ఇప్పుడు ఎంతైనా ఉంది.



(ఏప్రిల్ 11 మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా..)

గుండమల్ల సతీష్ కుమార్.

## యాదవ సంఘం ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ ఆలయం లో ప్రత్యేక పూజలు ..

**ఆలేరు ఏప్రిల్ 10 ప్రభాత సూర్య :** యాదగిరి గుట్ట భువనగిరి జిల్లా ఆలేరు నియోజక వర్గం కాచారం ( కైలాస పురం) లోని శ్రీ వాసవి రేణుక ఎల్లమ్మ బసవ లింగేశ్వర స్వామి ఆలయం లో శుక్రవారం ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ధార్మిక పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ సందర్భంగా యాదవ సంఘం నాయకులు బత్తుల ఎలేందర్ సునీత యాదవ్ ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని అర్చన విశేష పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో సింగారం 2 వ వార్డ్ సభ్యులు వల్లాల అనిత ఎలేందర్,4 వ వార్డ్ సభ్యులు రేణుక చంద్రమౌళి,ఆత్మకూరు,వివిధ గ్రామాల భక్తులు తదితరులు పాల్గొన్నారు వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు మహా అన్నప్రసాదం అందజేసిన ఆలయ నిర్వాహకులు





## పాఠశాల విద్యార్థులకు 13 రోజులపాటు అల్పాహారం అందజేస్తున్న సర్పంచ్ లక్ష్మీరాంరెడ్డి

**తుర్కపల్లి, ఏప్రిల్ 10 ప్రభాతసూర్య:** తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శుక్రవారం నుండి 23 తారీకు వరకు అల్పాహారాన్ని అందజేస్తున్నట్లు సర్పంచ్ తునికి లక్ష్మీరాంరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఉదయం పూట ఏమీ తినకుండా పాఠశాలకు వస్తున్నారని అది గమనించి అల్పాహారాన్ని సొంత ఖర్చులతో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో గజిటెడ్ హెచ్ఎం సత్యం ,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## కే ఎన్ ఎం కళాశాలలో బేసిక్ స్టాటిస్టిక్స్ ఇన్ టీచింగ్ ఆఫ్ ఎకనామిక్స్ అనే అంశంపై సెమినార్

**మిర్యాలగూడ ఏప్రిల్ 10:-( ప్రభాత సూర్య:** విద్యార్థులు స్టాటిస్టిక్స్ సబ్జెక్టును నేర్చుకోవడం ద్వారా మార్కులతో పాటు మన నిత్యజీవితంలో కూడా ఈ సబ్జెక్టు ఉపయోగపడుతుందని సెంటర్ ఫర్ ఎకనామిక్స్ అండ్ సోషల్ స్టడీస్విజిటింగ్ ప్రొఫెసర్ ఎస్. ఇంద్రకాంత్ అన్నారు. కేఎన్ఎమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బేసిక్ స్టాటిస్టిక్స్ ఇన్ టీచింగ్ ఆఫ్ ఎకనామిక్స్ అనే అంశంపై రెండు రోజుల జాతీయ వర్క్ షాప్ ముగిసింది. రెండవ రోజు కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ ఇన్ ఎకనామిక్స్, రిసోర్స్ పర్సన్ చిట్టెడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఫ్రీక్వెన్సి క్రిమిలేటివ్ ఫ్రీక్వెన్సీ అనే రెండు స్టాటిస్టిక్స్ టాపిక్స్ పైన అధ్యాపకులకు విస్తృత ఉపన్యాసాన్ని కొనసాగించారు. స్టాటిస్టిక్స్ అనేది స్కూల్ ఎడ్యుకేషన్ నుంచి ఉన్నత విద్య వరకు విద్యార్థులు ప్రత్యేక చొరవ తీసుకొని ఈ సబ్జెక్టును నేర్చుకోవాలని కృష్ణారెడ్డి అన్నారు. ముగింపులో పాల్గొన్న ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ ఇంద్రకాంత్ అధ్యాపకులనుద్దేశించి ప్రసంగిస్తూ వారికి టైం సిరీస్ ఎనాలసిస్ అనే టాపిక్ పైన క్లాస్ నిర్వహించడంతోపాటు మెటీరియల్ కూడా అందజేశారు. ప్రొఫెసర్ ఇంద్రకాంత్ మాట్లాడుతూ పూర్వకాలంలో స్టాటిస్టిక్స్ సబ్జెక్ట్ అనేది కొద్ది మంది మాత్రమే చదువుకునే సబ్జెక్టుగా ఉండిందని కాలక్రమంలో స్టాటిస్టిక్స్ సబ్జెక్ట్ అనేది కేవలం మాథ్స్ స్టాటస్టిక్స్ విద్యార్థులు మాత్రమే కాకుండా సోషల్ స్టడీస్, లిటరేచర్ సైకాలజీ ఇలా అన్ని శాస్త్రాలలో స్టాటిస్టిక్స్




అనేది గొప్పగా అభివృద్ధి చెందిన సబ్జెక్ట్ అని చదువు రాని వ్యక్తులు కూడా తమ జీవితంలో రోజువారి వ్యవహారాలలో స్టాటిస్టిక్స్ ను ఉపయోగిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ ఇంద్రకాంత్ మాట్లాడుతూ కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల అర్థశాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ అయిన డాక్టర్ గుమ్మడి నరేష్ ఆధ్వర్యంలో వరుస క్వాంటిటీ టు టెక్నిక్స్, స్టాటిస్టిక్స్ సబ్జెక్టుల పట్ల అధ్యాపకులకు ట్రైనింగ్ నిర్వహించడం పట్ల ఆయన ప్రత్యేకమైన శుభాకాంక్షలు, ప్రిన్సిపల్ భీమార్జునరెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. రెండు రోజుల స్టాటిస్టిక్స్ వర్క్ షాప్ కు సంబంధించి లంచ్ స్పాన్సర్ చేసిన గాయత్రి రైస్ ఇండస్ట్రీస్ ప్రొప్రైటర్ ముత్యాల బాబురావు మాట్లాడుతూ కేఎన్ఎం కళాశాల తలపెట్టే అకాడమిక్ కార్యక్రమాలకు తమ వంతు సహాయం ఎప్పుడూ ఉంటుందని ప్రిన్సిపాల్ కు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ భీమార్జునరెడ్డి మాట్లాడుతూ కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్న ఈ ట్రైనింగ్ లో పాల్గొన్న వారిని ప్రత్యేకంగా అభినందించి భవిష్యత్తులో కూడా కేఎన్ఎం నిర్వహించే కార్యక్రమాలకు ఇదే స్ఫూర్తితో హాజరు కావలసిందిగా తెలంగాణ రాష్ట్రం నుంచి వివిధ జిల్లాల నుంచి హాజరైన అధ్యాపకులకు సూచనలు చేశారు. కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించిన వర్క్ షాప్ డైరెక్టర్ డాక్టర్ గుమ్మడి నరేష్ ను అభినందించారు. కార్యక్రమంలో తెలంగాణ ఉన్నత విద్యా మండలి రిసోర్స్ పర్సన్స్, నంద్యాల శేఖర్రెడ్డి, పాల్గొన్నారు.

# రైల్వే ట్రాక్ నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు ఎకరానికి కోటి యాభై లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించాలి

## సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా



**భువనగిరి, ఏప్రిల్ 10(ప్రభాత సూర్య):** నడికుడి నుండి బీబీనగర్ వరకు రెండవ లైన్ రైల్వే కట్ట (ట్రాక్) నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు బహిరంగ మార్కెట్ రేటు ప్రకారం కోటి యాభై లక్షల రూపాయలు (1.50) నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేసినారు. శుక్రవారం భువనగిరి మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలో సీపీఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా రైల్వే ట్రాక్ నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులతో ముఖాముఖిగా చర్చించి వారి సమస్యలను తెలుసుకున్న అనంతరం నర్సింహ మాట్లాడుతూ వందల సంవత్సరాలుగా రెక్కలు ముక్కలు చేసుకుని భూమి మీద ఆధారపడి జీవిస్తున్న రైతులు ప్రభుత్వ అవసరాల పేరుతో భూములను గుంజుకోవడంతో వీధినా పడుతున్నారని, అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వెలిబుచ్చారు. పాలకులు అవసరాల కోసం భూములు తీసుకునే ముందు అనేక మాయ మాటలు చెబుతూ భూములు తీసుకున్న తర్వాత తగిన నష్టపరిహారం చెల్లించే విధంగా బాధ్యత తీసుకోవడం లేదని విమర్శించారు. అనాజిపురం గ్రామంలో ఒక ఎకరం బహిరంగ మార్కెట్లో కోటి యాభై లక్షల రూపాయలకు పైగా ధర పలుకుతుందని ప్రభుత్వం మాత్రం రిజిస్ట్రేషన్ రేటు ప్రకారం 22 లక్షల రూపాయలు ఎకరానికి నష్టపరిహారం చెల్లిస్తామని చెప్పడం ఎట్లా కరెక్ట్ అని ప్రశ్నించారు. ప్రభుత్వం ఇచ్చే నష్టపరిహారం ఇతర ప్రాంతంలో 10 గుంటల భూమి కూడా రాదని అన్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ, జిల్లా కలెక్టర్ బాధ్యత తీసుకొని రైల్వే కట్ట నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులందరికీ బహిరంగ మార్కెట్ రేటు ప్రకారం నష్టపరిహారం చెల్లించే విధంగా ప్రభుత్వాన్ని ఒప్పించాలని, రైల్వే డిపార్ట్ మెంట్ లో భూములు కోల్పోతున్న ఒక్కొక్క రైతు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని నర్సింహ కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం , సిపిఎం సీనియర్ నాయకులు గునుగుంట్ల శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ రాయపురం సురేష్ , సిపిఎం శాఖ కార్యదర్శి ఏదునూరి వెంకటేష్ , సిపిఎం గ్రామ నాయకులు తోటకూరి మల్లేష్ , బొల్లెపల్లి ప్రవీణ్ , రైతులు ఏదునూరి శ్రీశైలం , అందె శ్రీనివాస్ , గోగు మల్లేశం , ఏదునూరి కేశవులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగాల పేరుతో మోసం చేస్తున్న ముఠా అరెస్ట్....





మాదాపూర్ ప్రభాత సూర్య :మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిరుద్యోగ యువతకు సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు, శిక్షణ, మంచి జీతాలు ఇప్పిస్తామని నమ్మబలికి కోట్ల రూపాయలు వసూలు చేసి మోసాలకు పాల్పడిన కేసులో ప్రధాన నిందితుడు ఎరుకుల మహేశ్‌తో పాటు షేక్ నజీర్‌బాషా, కురపాటి ఉదయలక్ష్మిని పోలీసులు అరెస్ట్ చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు, నిందితుల వద్ద నుంచి రెడ్‌మీ నోట్ 14 ప్రో మొబైల్ ఫోన్, టీఎస్-07ఏఈ-5246 నంబర్ గల యమహా ఫసినో స్కూటీతో పాటు బ్యాంకు పాస్‌బుక్కు, చెక్‌బుక్కు, విజిటింగ్ కార్డులు, ఐడీ కార్డులు, క్యామెల్-క్యూ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్‌కు సంబంధించిన రబ్బర్ స్టాంపులు, లెటర్‌హెడ్లు తదితర పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం, జనగామకు చెందిన మహేశ్ 2019 నుంచి 2024 వరకు పలు సంస్థల్లో పనిచేసిన అనుభవంతో ఉద్యోగార్థులను తప్పుడు హామీలతో ఆకర్షించి డబ్బులు వసూలు చేసే అక్రమ విధానాన్ని గమనించి, అదే తరహాలో 2024 ఆగస్టు 30న కూకట్‌పల్లిలోని మంజీరా ట్రినిటీ కార్పొరేట్ భవనంలో క్యామెల్-క్యూ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థను ప్రారంభించినట్లు తెలిపారు. అనంతరం మాధాపూర్‌లో మరో రెండు శాఖలు ప్రారంభించి, ఇతర నిందితుల సహకారంతో అభ్యర్థుల నుంచి ఒక్కొక్కరికి రూ.80 వేల నుంచి రూ.1.80 లక్షల వరకు వసూలు చేసి, కొందరి వద్ద రూ.3 లక్షల వరకు కూడా తీసుకున్నట్లు గుర్తించారు. మొత్తంగా సుమారు 452 మంది సంస్థలో చేరగా, వారిలో చాలామంది నుంచి డబ్బులు వసూలు చేసినట్లు, ఇప్పటివరకు దాదాపు రూ.5 కోట్ల వరకు అక్రమంగా సేకరించినట్లు దర్యాప్తులో తేలిందని పోలీసులు వెల్లడించారు. శిక్షణ, ఉద్యోగాలు, జీతాలు ఇస్తామని చెప్పి కొంతకాలం తర్వాత జీతాలు చెల్లించకపోవడంతో పాటు చెల్లించిన డిపాజిట్లు కూడా తిరిగి ఇవ్వకుండా సంస్థ మూసివేసి పరారైనట్లు ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. ఈ కేసులో ఏ2 రాంబాబు, ఏ3 షరీఫ్, ఏ5 శ్రీకాంత్‌రెడ్డి, ఏ6 మహిత, ఏ7 ఝాన్సీ, ఏ8 ప్రభాకర్, ఏ10 అబ్దుల్ రహీమ్ పరారీలో ఉన్నారని, వీరిపై మాధాపూర్ పోలీస్ స్టేషన్‌లో మరో రెండు కేసులు, ఏ1పై కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్‌లో మరో కేసు కూడా ఉన్నట్లు పేర్కొన్నారు. మరింత దర్యాప్తులో ఇంకా బాధితులు బయటపడే అవకాశం ఉందని, మోసం చేసిన మొత్తం కూడా మరింత పెరిగే అవకాశం ఉందని పోలీసులు తెలిపారు. అరెస్టైన నిందితులను న్యాయస్థానంలో హాజరు పరిచి రిమాండ్‌కు తరలించనున్నట్లు వెల్లడించారు. ఏసీపీ చి. శ్రీధర్ పర్యవేక్షణలో ఇన్‌స్పెక్టర్ డి. కృష్ణమోహన్, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ డి. విజయ్‌నాయక్, ఎస్ఐ కె. బాలరాం, ఎస్ఐ చ. సంతోష్‌కుమార్ తదితరులు ఈ కేసును ఛేదించినట్లు అధికారులు తెలిపారు.

# సామాజిక సంస్కరణల కోసం పూలే చేసిన పోరాటం..

మహాత్మ జ్యోతిరావు పూలే చరిత్ర -- ప్రత్యేక కథనం...



**ఆలేరు ఏప్రిల్ 10 ప్రభాత సూర్య:** జ్యోతిరావు పూలే (1827--1890) 19వ శతాబ్దంలో మహారాష్ట్రకు చెందిన గొప్ప భారతీయ సామాజిక సంస్కర్త, విద్యావేత్త మరియు ఆలోచనాపరుడు. సమాజంలో కుల వివక్ష, అంటరానితనం, స్త్రీల అణచివేత వంటి అన్యాయాలకు వ్యతిరేకంగా ఆయన ధైర్యంగా పోరాడారు. సమానత్వం, విద్య మరియు మానవ హక్కుల కోసం ఆయన చేసిన కృషి భారతదేశ సామాజిక చరిత్రలో ఒక కీలక మలుపు.1827 ఏప్రిల్ 11న మహారాష్ట్రలోని సతారా జిల్లాలో ఒక సాధారణ మాలి కుటుంబంలో ఆయన జన్మించారు.తండ్రి గోవిందరావు, తల్లి చిమ్నాబాయి.చిన్న వయసులోనే తల్లిని కోల్పోయినా,విద్యపై ఆసక్తితో పూణేలోని స్కాటిష్ మిషన్ హైస్కూల్‌లో చదువుకున్నారు. 13 ఏళ్ల వయసులోనే సావిత్రిబాయ్ పూలే తో ఆయన వివాహం జరిగింది. ఈ దంపతులు కలిసి భారతదేశంలో సామాజిక మార్పుకు పునాది వేశారు. 1848లో పూణేలో బాలికల కోసం మొదటి పాఠశాలను స్థాపించడం ద్వారా మహిళా విద్యకు శ్రీకారం చుట్టారు. ముఖ్యంగా తక్కువ కులాలకు చెందిన బాలికలకు విద్య అందించడం ద్వారా సమాజంలో సమానత్వాన్ని పెంపొందించారు. ఆ కాలంలో ఇది ఒక విప్లవాత్మక చర్యగా భావించబడింది. 1873లో ఆయన సత్యశోదక్ సమాజ్ ను స్థాపించారు. ఈ సంస్థ ద్వారా కులరహిత సమాజ నిర్మాణం, సమానత్వం, సామాజిక న్యాయం కోసం పోరాడారు. వితంతువుల పునర్వివాహాలను ప్రోత్సహించడం,వారికి ఆశ్రయం కల్పించడం వంటి కార్యక్రమాలు చేపట్టారు.అంటరానితనం నిర్మూలన, అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన నిరంతరం కృషి చేశారు.ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా 1888లో ఆయనకు "మహాత్మ" అనే బిరుదు లభించింది. ఆయన రచించిన 'గులామ్గిరి' వంటి గ్రంథాలు సమాజంలోని అసమానతలను ప్రశ్నిస్తూ ప్రజల్లో చైతన్యం కలిగించాయి. 1890 నవంబర్ 28న పూణేలో ఆయన కన్నుమూశారు. అయినప్పటికీ ఆయన ఆలోచనలు,సేవలు ఇప్పటికీ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయి. మహాత్మ జ్యోతిరావు పూలే చేసిన కృషి భారతదేశంలో సామాజిక న్యాయం, విద్యా విప్లవానికి బలమైన పునాది వేసింది.. ఇండిపెండెంట్ జర్నలిస్ట్ గుండు మధుసూదన్..



## మూడవ రోజుకు చేరిన విద్యుత్ కార్మికుల సమ్మె

**చౌటుప్పల్, ఏప్రిల్ 10, ప్రభాత సూర్య :** రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు ఆర్టిజన్ కార్మికులు మూడోరోజు చౌటుప్పల్ డివిజన్లో సమ్మెలో పాల్గొన్నారు. రాష్ట్ర జేఏసీ తరఫున 1104 రాష్ట్ర నాయకులు కృష్ణ పాల్గొని ఆర్టిజన్ కార్మికుల ఏపీఎస్పీ రూల్స్ వర్తించే వరకు సమ్మె విరమించేది లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కార్మికురాలు కృష్ణవేణి,అనిత, డివిజన్ చైర్మన్ విజయకుమార్,కన్వీనర్ పవన్, బాల శంకర్,కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాటసారుల దాహార్తిని తీర్చేందుకు మజ్జిగ కేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయం

చలివేంద్రం ఏర్పాటు కేవలం సేవ కాదు ఇది ప్రతి ఒక్కరి బాధ్యత

టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్





**కూకట్ పల్లి, ఏప్రిల్ 10 (ప్రభాత సూర్య) :** ఒక గ్లాస్ నీరు ఇవ్వడం ఒక జీవితాన్ని నిలబెట్టడం అని, చలివేంద్రం ఏర్పాటు కేవలం సేవ కాదు ఇది మన బాధ్యత ఇది కేవలం కార్యక్రమం కాదు ఇది మన సంస్కారం అని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ అన్నారు. వేసవి ని దృష్టిలో పెట్టుకుని "ప్రజల దాహం తీర్చేందుకు ఆల్విన్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్వారీ శశిధర్ ఆధ్వర్యంలో ఎల్లమ్మబండ, పీజేఆర్ నగర్, ఆల్విన్ కాలనీ లాస్ట్ బస్ స్టాప్ నందు ఏర్పాటు చేసిన చల్లని తాగునీరు (చలివేంద్రాన్ని) మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ నాయకులతో కలిసి శుక్రవారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి డివిజన్లలో ఒక చలివేంద్రం ఏర్పాటు ద్వారా వేసవి ఎండలు తీవ్రంగా ఉన్నప్పుడు, ఒక్క గ్లాస్ చల్లని నీరు కూడా ప్రాణాలను కాపాడగలదని అన్నారు. అలాంటి సమయంలో ఏర్పాటు చేసే చలివేంద్రం అనేది దాహంతో అలమటించే వారికి ఒక చిన్న ఆశ్రయం, ఒక గొప్ప ఉపశమనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవి, కట్ల శేఖర్ రెడ్డి, నర్సింగ్ రావు, రెహ్మాన్, సంగమేష్, వాసు, శివ, ప్రభాకర్, గోపాల్, నవాజ్, పాండు, దేవ, వాసుదేవరావు, శ్రీనివాస్ గౌడ్, బాల స్వామి, బొర్రా నాగేశ్వర్ రావు, దేవ, రఫీక్, శ్రీను, ఆంజనేయులు, వీరేష్ చారి, రాంరెడ్డి, అబ్దుల్, కలీల్, షంషు, నరేష్, రాము, మగ్దుం, రామయ్య, మూర్తి, డేవిడ్ రాజు, వెంకటేష్, వెంకట్ రావు, ఏడుకొండలు, శేఖర్, సురేష్, రమేష్, రాజ్ కుమార్, మహేష్, నరేందర్, గుడ్ల శ్రీను, తెనాలి పంతులు, ఎస్ రాములు, ఎం రవి, నాగయ్య గౌడ్, సూరి బాబు, మురళి, మున్నా భాయి, గోపి, శ్రీనివాస్, శేఖర్, కృష్ణ, జైరామ్, మధు, లక్ష్మణ్, గౌరీ శంకర్, మహేష్, సురేష్, రమేష్, మహిళలు శిరీష సత్తూర, దుర్గా తదితరులు పాల్గొన్నారు.

## తెల్ల రేషన్ కార్డు కలిగిన వారందరూ జాతీయ కుటుంబ ప్రయోజన పథకానికి అర్హులు




**మిర్యాలగూడ ఏప్రిల్ 10:-( ప్రభాత సూర్య):** మిర్యాలగూడ పట్టణంలో అర్హులైన వారు జాతీయ కుటుంబ ప్రయోజన పథకం(ఎన్ఎఫ్బిఎస్) కింద ఇంటి యజమాని చనిపోయినట్లయితే వారి కుటుంబానికి 20వేల రూపాయల ఆర్థిక సహాయం కేంద్ర ప్రభుత్వం అందిస్తుందని ఇందుకు ఈ నెల 14వరకు దరఖాస్తు చేసుకోవాలని స్థానిక మునిసిపల్ కమీషనర్ జి. శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ విషయం పట్టణంలోని స్వయం సహాయక సంఘాల మహిళలు గాని భవన కార్మికులు గాని, ఇతర పనిచేసే కూలీలు గాని, రైస్ మిల్లు గుమస్తాలు గాని, శానిటేషన్ సిబ్బంది గానీ తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరు కూడా ఇంటి యజమాని చనిపోయినట్లయితే మీ సేవలో 14 వరకు అప్లికేషన్ పెట్టుకోవాలని మున్సిపల్ కమిషనర్ జి శ్రీనివాస్ కోరారు.

## గ్రామ పాలన ఆఫీసర్ పై దాడిని ఖండిస్తున్నాం

### ..గుర్రాల బాలకృష్ణ, రాష్ట్ర కోశాధికారి తెలంగాణ గ్రామ పాలన ఆఫీసర్స్ అసోసియేషన్..



**ఆలేరు ఏప్రిల్ 10 ప్రభాత సూర్య :** మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం తిమ్మాపూర్ గ్రామ పాలన ఆఫీసర్ భూపాల్ క్షేత్ర స్థాయి విచారణ కొరకు విధి నిర్వహణలో భాగంగా భూమి మీదకు వెళ్లగానే కండ్లల్లో కారంపొడి చల్లి దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని ,ప్రభుత్వం వెంటనే గ్రామ పాలన ఆఫీసర్ పై దాడి చేసుకున్న వ్యక్తిని అరెస్టు చేయాలని కోరుతూ గ్రామ పాలన ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నాము.అదే విధంగా విషయం తెలుసుకున్న వెంటనే మన అసోసియేషన్ తరపున జిల్లా కమిటీ పై అధికారుల సమన్వయం తో నిందితులపై కేసు చేయించడం జరిగింది. మెదక్ జిల్లా కమిటీ కి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ అందరూ ఐకమత్యం తో ముందుకు వెళ్ళి నిందితులకు శిక్ష పడేలా చేయాలి అని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము అని తెలిపినారు.

## సిపిఐ (ఎంఎల్)ఎన్ డి ఆర్ ఆధ్వర్యంలో కామ్రేడ్ కానూరి వెంకటేశ్వరరావు 11వ వర్ధంతి...




**ఆలేరు ఏప్రిల్ 10 ప్రభాత సూర్య.. :** ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య సంస్థ స్థాపకుడు కామ్రేడ్ కానూరి వెంకటేశ్వరరావు 11వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి,రెండు నిమిషాలు మౌనం పాటించి,నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర నాయకులు కామ్రేడ్ పంగ అంజయ్య మాట్లాడుతూ కళ కల కోసం కాదని,కళ కాసుల కోసం కాదని,కళ ప్రజల కోసమని ప్రజా చైతన్యం కోసమని,ప్రజా సమస్యల పరిష్కారం కోసమని భావించి కామ్రేడ్ కానూరి గారి బాల్యం నుండి తన జీవితమంతా నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం జరిగే పోరాటాల్లో ప్రజలను చైతన్యం చేయడానికి వివిధ కళారూపాలలు ప్రదర్శించాడని తెలిపారు.కామ్రేడ్ కానూరి జీవితం నేటి రచయితలకు,కవులకు, కళాకారులకు,గాయకులకు, స్ఫూర్తిదాయకమని తెలిపారు.ఈ కార్యక్రమంలో పి రవి ,జై మల్లేష్,పి వరలక్ష్మి, కే సునీత,పి నాగరాజు,పి సరిత,డి అంజయ్య,పి జయమ్మ, జే సత్తమ్మ,పి సునీల్,జె అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిఎస్టి ఇన్స్పెక్టర్‌గా ఏలే సుభాష్ చంద్రబోస్



**సంస్థాన్ నారాయణపూరశీ, ఏప్రిల్ 10(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూరశీ మండల చెందిన ఏలే నరసింహ- పారిజాతల కుమారుడు ఏలే సుభాష్ చంద్రబోస్ మొన్న జరిగిన జిఎస్టి ఇన్స్పెక్టర్ పరీక్షా ఫలితాలలో లెవెల్ 7 లో ఎంపికయ్యాడు. ప్రస్తుతం సుభాష్ చంద్రబోస్ కేంద్ర రక్షణ శాఖ భాగంలో ఆడిటింగ్ సెక్షన్లో గత సంవత్సరం ఉద్యోగం సాధించి. ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూనే ఉన్నత ఉద్యోగం కొరకు పరీక్షలను రాసి జీఎస్టీ ఇన్స్పెక్టర్ గా ఎంపికయ్యాడు గతంలో కూడా సుభాష్ చంద్రబోస్ రెండు మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాడు. నారాయణపురం చేనేత ముద్దుబిడ్డ సుభాష్ చంద్రబోస్ జిఎస్టి ఇన్స్పెక్టర్ గా ఎంపిక అవడం పట్ల నారాయణపురం గ్రామానికి గర్వకారణశీ అని అన్నారు.

## ఘనంగా అమ్మపాలెం సర్పంచ్ గాలిబ్ పాషా జన్మదిన వేడుకలు







**ఖమ్మం( ప్రభాత సూర్య ప్రతినిధి):** ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం అమ్మపాలెం గ్రామంలోని సేవాలాల్ బంజారా కాలనీలో గ్రామ సర్పంచ్ షేక్ గాలిబ్ పాషా జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ వేడుకలు ఒకటో వార్డు సభ్యురాలు బానోతు పద్మ నివాసం దగ్గర నిర్వహించారు.ఈ సందర్భంగా చిన్నా పెద్దా తేడా లేకుండా గ్రామ ప్రజలంతా భారీగా హాజరై ఆనందోత్సాహాలతో కేక్ కట్ చేసి సర్పంచ్ కి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గాలిబ్ పాషా ని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ బంజారా కాలనీ ప్రజలతో పాటు పదో వార్డు సభ్యురాలు భానోతు లాలమ్మ బానోతు గోపీనాథ్ అలాగే యువకులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





# ప్రజా ప్రభుత్వం చేనేత కార్మికులను ఆదుకుంటుంది

### ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన ఘనత నేతన్నలదే...
### నేతన్న లకు నేను అండగా ఉంటా...
### నేతన్నల భీమా పథకం చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే...
### ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



**గట్టుప్పల్,ఏప్రిల్ 10,ప్రభాత సూర్య :** ప్రజా ప్రభుత్వం చేనేత కార్మికులను ఆదుకుంటుందని,నాగరిక ప్రపంచంలో ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన ఘనత నేతన్నలదేనని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం గట్టుప్పల్ మండల కేంద్రంలో చేనేత రుణమాఫీ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని వారి చేతుల మీదుగా చేనేత రుణమాఫీ పథకం కింద 140 మంది చేనేత కార్మికులకు1 కోటి 10 లక్షల 75 వేల రూపాయల చెక్కులను, అలాగే నేతన్నల బీమా పథకం కింద 7 గురు వ్యక్తులకు 35 లక్షల విలువ చేసే చెక్కులను వారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ... తన చిన్ననాటి నుండి చేనేత కార్మికుల సమస్యలపై అవగాహన ఉందన్నారు.తమ స్వ గ్రామంలో చేనేత వాళ్లతో కలిసిమెలిసి జీవించేవాళ్లమని గుర్తు చేసుకున్నారు. నేటి కాలంలో టెక్నాలజీ పెరిగి మరమగ్గాలు వచ్చిన తర్వాత నేతన్న లకు కష్టాలు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. నాగరిక ప్రపంచంలో ప్రజల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టిన ఘనత నేతన్నలదేనని కొనియాడారు. బట్టలు నేస్తున్న నేతన్నల జీవితాలు అంతంతమాత్రంగా ఉంటే.. అవి అమ్మి సొమ్ము చేసుకుంటున్నా వాళ్ళ జీవితాలు మాత్రం చాలా బాగున్నాయన్నారు.మరోమారు చేనేత కార్మికుల సమస్యలపై అధ్యయనం చేసి ఒక నివేదిక తయారు చేసుకొని నేతన్నలను తీసుకొని ముఖ్యమంత్రి దగ్గరికి వెళ్తానని తెలిపారు. పేదరికంలో ఉండి చేనేత వృత్తి పైన ఆధారపడి జీవిస్తున్న నేతన్నల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజా ప్రభుత్వం చేనేత కార్మికులను ఆదుకుంటుందని ధైర్యం చెప్పారు.నేతన్నల సమస్యలు తీర్చే వరకు నేను మీ వెంట ఉంటానని అన్నారు. గట్టుప్పల్ మండల ఏర్పాటు తన రాజీనామా పుణ్యమేనని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో చేనేత సంఘ నాయకులు, చేనేత కార్మికులు, తదితరులు పాల్గొన్నారు



# చేనేత కార్మికుల రుణమాఫీ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి





**గట్టుప్పల ప్రభాతసూర్య ఏప్రిల్10:**చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్థానాని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేనేత కార్మికులకు భరోసా ఇచ్చారు. శుక్రవారం గట్టుప్పల్ మండల కేంద్రంలో చేనేత బీమా రుణమాఫీ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఆధునిక నాగరిక ప్రపంచంలో ప్రజల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టిన ఘనత నేతన్నలదేనని అన్నారు. మా గ్రామంలో చేనేత కుటుంబాలతో కలిసిమెలిసి జీవించటంతో నా చిన్ననాటి నుండి చేనేత కార్మికుల సమస్యలపై అవగాహన ఉందన్నారు. చేనేత సమస్య లపై అధ్యయనం చేసి ఒక నివేదిక తయారు చేసుకొని నేతన్నలను ముఖ్యమంత్రి దగ్గరికి తీసుకపోతానన్నారు. పేదరికంలో ఉండి చేనేత వృత్తి పైన ఆధారపడి జీవిస్తున్న నేతన్నల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి న్యాయం చేస్తానన్నారు. ప్రజా ప్రభుత్వం చేనేత కార్మికులను ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు.నేతన్నల బీమా పథకం కింద ఏడుగురు వ్యక్తులకు రూ.35 లక్షల విలువ చేసే చెక్కులు, చేనేత రుణమాఫీ పథకం కింద 141 మంది నేతన్నలకు 1 కోటి 10 లక్షల 75 వేల రూపాయల చెక్కులను పంపిణి చేశారు. గట్టుప్పల మండల ఏర్పాటు నా రాజీనామా పుణ్యమే అని మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. అంతకు ముందు ఆయన గట్టుప్పల మండల పరిధిలోని కమ్మగూడెం గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం తెరట్ పల్లి గ్రామంలో నిరుపేద మహిళ ఆకుల పద్మ నూతన ఇందిరమ్మ గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, జౌళిశాఖ ఏడి ద్వారాక్, చండూరు మున్సిపల్ చైర్మన్ కోడి శ్రీనివాసులు, వైస్ చైర్మన్ బూతరాజు దశరథ, గట్టుప్పల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సర్పంచ్ నామని జగన్నాధం, తహసీల్దార్ రాములు, ఎంపీడీవో వసంత లక్ష్మి,ఎడిఓ గోపాల్, సింగం వెంకటేశం,రావుల రమేష్, దోర్నాల భరద్వాజ్ నేత గజం సత్యం, విరమల్ల శ్రీషెలం, కంచుకట్ల సంపత్, బిమనపల్లి రామయ్య,చందా వెంకటేశం, ఉప సర్పంచ్ కమ్మం లక్ష్మయ్య,దోర్నాల ఆంజయ్య, పెదగని నరేందర్, మొద్దు గణేష్ చేరుపల్లి ఆంజనేయులు,బిమాగాని మల్లేశం,కర్నాటి శ్రీనివాస్, వార్డు సభ్యులు గట్టుప్పల పుట్టపక చేనేత కార్మికులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## మరోమారు షాకిచ్చిన పసిడి ధర

### ఏకంగా రూ.1,520 పెరుగుదల

న్యూఢిల్లీ,ఏప్రిల్10: పసిడి ప్రియులకు మరోసారి షాకిస్తూ బంగారం, వెండి ధరలు భారీగా పెరిగాయి. అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో దేశీయ మార్కెట్‌లో పసిడి పరుగు కొనసాగుతోంది. తాజాగా 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధరపై ఏకంగా రూ.1,520 పెరగడంతో, ప్రస్తుతం రూ.1,53,000 మార్కుకు చేరుకుంది. 22 క్యారెట్ల పసిడి ధర కూడా రూ.1,400 మేర ఎగబాకి, 10 గ్రాముల ధర రూ.1,40,250 వద్ద కొనసాగుతోంది. పసిడితో పాటే వెండి కూడా అదే స్థాయిలో దూసుకుపోతోంది. కిలో వెండి ధరపై ఏకంగా రూ.5,000 పెరగడంతో ప్రస్తుత ధర రూ.2,65,000కి చేరింది. వరుసగా పెరుగుతున్న ఈ ధరలతో సామాన్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరగాలి

### కారేపల్లి ఎంఈఓ జయరాజు పిలుపు

ఖమ్మం:ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలు పెంచేందుకు స్థానిక ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని కారేపల్లి ఎంఈఓ జయరాజు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని బొక్కలతండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం 5వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఎంఈఓ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో అర్హత కలిగిన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్యా బోధన ఉంటుందన్నారు. అదేవిధంగా విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు. రాబోయే విద్యా సంవత్సరం నుండి 21 రకాల వస్తువులతో కూడిన కిట్ ను విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తుందన్నారు. అదేవిధంగా అల్పాహారం కూడా ఇవ్వనున్నట్లు చెప్పారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన ఆటపాటలు సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను అలరించాయి. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వాంకుడోత్ హనుమంతరావు, కోమట్ల గూడెం స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు శారద, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంగిలాల్ ఉపాధ్యాయులు రజిని కుమారి శుక్ర,ఎమ్మార్పీ సిబ్బంది మోతిలాల్, విజయ్, కుమార్,పరమేష్,రాములు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## హెచ్ఐవి రక్తం ఎక్కించిన ఘటన

### ఆత్మహత్య చేసుకున్న యువతి

హైదరాబాద్: ప్రేమించిన అమ్మాయికి హెచ్ఐవీ రక్తం ఎక్కించిన ఘటనలో సదరు యువతి రమణి(23) ఆత్మహత్య చేసుకుంది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడింది. మేడ్చల్ జిల్లా అన్నోజిగూడ రాజీవ్ గృహకల్పలోని తమ ఇంట్లో రమణి ఆత్మహత్యకు పాల్పడింది. పోచారం ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ ఘటన తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన రమణి.. ఎదులాబాద్‌లోని ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ చదువుతోంది. అయితే, సమీప బంధువైన మనోహర్‌తో ఆమెకు నిశ్చితార్థం చేశారు కుటుంబసభ్యులు. పెళ్లికి అంతా సిద్ధమైన తర్వాత వైద్య పరీక్షల్లో అతనికి ఎయిడ్స్ ఉందని తేలింది. దీంతో యువతి కుటుంబసభ్యులు మనోహర్‌తో పెళ్లికి నిరాకరించారు. ఇది మనసులో పెట్టుకున్న నిందితుడు తనను వివాహం చేసుకోవాలని రమణిని పలుమార్లు బలవంతం చేశాడు. ఆమె ఒప్పుకోక పోవడంతో ఈ ఏడాది మార్చి 11న ఇంట్లో యువతి ఒంటరిగా ఉన్న సమయంలో వచ్చి బలవంతంగా హెచ్ఐవీ రక్తాన్ని ఎక్కించాడు.

# కేబినేట్ ఎజెండా ముందే లీక్

అయితే, ఎజెండా అంశాలపై చర్చ ముగిసిన తర్వాత.. మంత్రులతో ప్రత్యేకంగా సమావేశమైన సీఎం చంద్రబాబు.. కీలక సమాచారం లీక్ అవుతున్న అంశంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేబినెట్ అజెండాతో పాటు ప్రభుత్వానికి సంబంధించిన ముఖ్యమైన వివరాలు ముందుగానే బయటకు ఎలా వస్తున్నాయంటూ మంత్రులను ప్రశ్నించారు. ఇకపై క్యాబినెట్ సమావేశానికి ముందే ఎజెండా లీకైతే సంబంధిత మంత్రులే బాధ్యత వహించాల్సి వస్తుందని స్పష్టంగా హెచ్చరించారు. గతంలో ఇలాంటి లీకుల కారణంగా ఎన్టీఆర్ తన కేబినెట్‌ను రద్దు చేసిన విషయాన్ని గుర్తుచేస్తూ, అలాంటి పరిస్థితి మళ్లీ రాకూడదని చెప్పారు. ఎన్టీఆర్ ఎవరు లేకుండా 15 రోజులు ప్రభుత్వాన్ని నడిపారని సీఎం గుర్తు చేశారు. పేపర్ లీక్ కేసులో ఆ రోజు బాలయోగి రాజీనామా చేశారని చెప్పారు. ఇప్పుడు సాంకేతికతతో ఎవరి నుంచి లీక్ అయిందో తేలికగా కనుక్కోవచ్చని స్పష్టం చేశారు. మంత్రులు, కార్యదర్శులు బాధ్యతగా ఉండాలని సీఎం చంద్రబాబు నాయుడు సూచించారు.మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతమైతే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అదేవిధంగా, ప్రభుత్వ పథకాల అమలుపై కూడా సీఎం మంత్రులకు పలు సూచనలు చేశారు. 'జలధార' పథకం గురించి ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలని సూచించారు. పాస్‌బుక్స్ వ్యవహారంపై రెవెన్యూ అధికారులు, సంబంధిత మంత్రులు నెలకు కనీసం నాలుగు సార్లు ప్రాంతాల వారీగా పర్యటించాలని ఆదేశించారు. 'సూర్య ఘర్' పథకంపై మరింత దృష్టి పెట్టాలని, వచ్చే ఏడాదితో ముగియనున్న లక్ష్యాలను సమయానికి పూర్తి చేయాలని మంత్రులకు నిర్దేశించారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే మహిళా బిల్లుపై కూడా కేబినెట్‌లో చర్చ జరిగింది. ఇక, రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై కూడా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. మూడు నుంచి నాలుగు నెలల వ్యవధిలో ఎన్నికలు నిర్వహించే అవకాశాలపై చర్చించినట్లు తెలుస్తోంది. మొత్తంగా, ఏపీ కేబినెట్‌లో లీకుల అంశంపై సీఎం చంద్రబాబు గట్టి హెచ్చరిక జారీ చేయడంతో పాటు, ప్రభుత్వ పథకాల అమలుపై స్పష్టమైన దిశానిర్దేశర చేశారు. అజెండా అంశాలు ముగిశాక వివిధ అంశాలపై మంత్రులతో సీఎం చర్చించారు. కేబినెట్ సమావేశం ప్రారంభమైనా అజెండా మాత్రం మంత్రులకు రాలేదని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రస్తావించారు.

# పిచ్చి వాగుడు వాగితే ఖబర్దార్

## అంగన్‌వాడీలకు సెల్‌ఫోన్లపై దుష్ప్రచారమా

## మండిపడ్డ మంత్రి సీతక్క

భద్రాద్రి కొత్తగూడెం: అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేయడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని స్త్రీ శిశు సంక్షేమ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి సీతక్క అన్నారు. అంగన్వాడీ అంటే అమ్మఒడి అంటూ సీతక్క అభివర్ణించారు. మినీ అంగన్వాడీలను కాంగ్రెస్ ప్రభుత్వం అప్ గ్రేడ్ చేసిందని.. ఆ టీచర్లకు ఇప్పుడు రూ.2 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్లు కూడా ఇస్తున్నామని పేర్కొన్నారు. అంగన్వాడీలకు గతంలో సెలవులు కూడా ఉండేవి కాదని.. కాంగ్రెస్ సర్కార్‌లో వారికి సెలవులు ఇస్తున్నట్లు మంత్రి సీతక్క వెల్లడించారు. అంగన్వాడీ కేంద్రాలను ఏర్పాటు చేసిన ఘనత మాజీ ప్రధాని, దివంగత ఇందిరా గాంధీకి దక్కుతుందని ప్రశంసించారు. మహిళా శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్‌లో అంగన్వాడీ టీచర్లకు మంత్రి సీతక్క స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేశారు. స్మార్ట్ ఫోన్లు పంపిణీ సందర్భంగా తనపై వస్తున్న ఆరోపణలను సీతక్క ఖండించారు. తనపై కొంతమంది పిచ్చి వాగుడు వాగుతున్నారని ఆగ్రహించారు. అసత్య ప్రచారాలతో అబద్దాలను ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. సెల్ ఫోన్ల కొనుగోలుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆన్ లైన్ టెండర్లు వేసిందని.. ఎక్కడా అవినీతి జరగలేదన్నారు. కేంద్రం ఇచ్చిన గైడ్ లైన్ల ద్వారా మాత్రమే రూ.11,600 తక్కువ రేటుతో సెల్ ఫోన్లు ఇస్తున్నామని పేర్కొన్నారు.తమ ప్రభుత్వం ఫోన్లు కొన్నది రూ.11 వేలకే అయితే రూ.14 వేలకు కొన్నట్లుగా ప్రచారం చేస్తున్నారని ఆగ్రహించారు సీతక్క. పేదలకు మంచి చేసే తమ లాంటి వాళ్ల మీద చిల్లర రాజకీయాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్న వారికి లీగల్ నోటీసులు ఇస్తామని మంత్రి హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏ పని చేసినా గత ప్రభుత్వ పాలకులకు నిద్రపట్టడం లేదని విమర్శించారు. నిజాలు ఉంటే నిరూపించాలని, అంతేగాని బట్ట కాల్చి మీద వేస్తామంటే ఉరుకునే పరిస్థితి లేదని మంత్రి సీతక్క హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు, జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ అంకిత్, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

# డిజిపి ఎదుట లొంగిపోయిన మావోయిస్టుల

## మొత్తం 42 మంది ఆయుధాలతో లొంగుబాటు

## వారికి పునరావాసం కల్పిస్తామన్న శివధర్ రెడ్డి

హైదరాబాద్: తెలంగాణ పోలీసుల ఎదుట మావోయిస్టు అగ్రనేత, పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ డిప్యూటీ కమాండర్ సోడిమల్ల కేశాలు లొంగిపోయారు. అతనితోపాటు మొత్తం 42 మంది మావోయిస్టులు సరెండర్ అయ్యారు. ఛత్తీస్‌గఢ్- తెలంగాణ సరిహద్దుల్లోని కర్రెగుట్టల నుంచి వచ్చి వీరంతా లొంగిపోయారు. ములుగు, భూపాలపల్లి మీదుగా పోలీసుల వద్దకు వెళ్లి లొంగిపోతున్నట్లు ప్రకటించారు.అనంతరం సరిహద్దుల నుంచి పోలీసులు వీరిని వాహనాల్లో హైదరాబాద్‌కు తరలించారు. మావోయిస్టు నేత హిడ్మా గెరిల్లాను వదిలి దండకారణ్య స్పెషల్ జోన్ కమిటీకి వెళ్లిన తర్వాత బెటాలియన్ బాధ్యతలను బడ్సే దేవాకు, కేశాలుకు అప్పగించారు. అయితే, కొన్ని రోజులు కిందటే కమాండర్ దేవా.. తెలంగాణ పోలీసుల ఎదుట లొంగుపోయారు. ఆ తర్వాత బెటాలియన్ బాధ్యతలు నిర్వహిస్తున్న సోడిమల్ల కేశాలు సైతం తాజాగా శుక్రవారం లొంగిపోయారు. ఇతనికి సోడిమల్ల అలియాస్ కేశాలు అలియాస్ నిఖిల్ వంటి పేర్లున్నాయి. ఈ మేరకు తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ప్రెస్ మీట్ నిర్వహించారు.మొత్తం 42 మంది మావోయిస్టులు ఆయుధాలతో లొంగిపోయినట్లు తెలిపారు. వీరిలో గెరిల్లా బెటాలియన్ కమాండర్ సోడిమల్ల అలియాస్ కేశాలు అలియాస్ నిఖిల్ ఉన్నారని వెల్లడించారు. తెలంగాణ పోలీసుల ఎదుట ఆయుధాలు, బంగారంతో లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిసినట్లు చెప్పారు. 36 తుపాకులు, ఐదు ఏకే 47లు, నాలుగు ఎస్ఎల్ఆర్‌లు, 1,007 తూటాలతో పోలీసులు ముందు మావోలు లొంగిపోయినట్లు పేర్కొన్నారు. అలాగే 800 గ్రాముల బంగారం సైతం అప్పగించినట్లు వెల్లడించారు. వీరి లొంగుబాటుతో అత్యంత కీలకమైన పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ పూర్తిగా కనుమరుగైనట్లు డీజీపీ శివధర్ రెడ్డి ప్రకటించారు.

**భారతదేశం స్వాతంత్ర్యం సముపార్జించి 80వ ఏట అడుగిడబోతున్నాం. సాధించిన విజయాలకన్నా అపజయాలే ఎక్కువగా చర్చించుకోవాలి. దేశంలో నేటికి సరైన విద్యావైద్యం అందడం లేదు. పేదలు పేదలుగానే జీవిస్తున్నారు. గృహవసతి అందని ద్రాక్షగా మారింది. విద్య డబ్బున్న వారికే అందుబాటులో ఉంది. విద్యకోసం మధ్యతరగతి, పేదలు అప్పులు చేయాల్సి వస్తోంది. సరైతన వైద్యం అందుబాటులోకి రావడం లేదు.**

వాతావరణాన్ని సృష్టించాయి. చదువుకునేందుకు విస్తృతంగా పెరిగిన అవకాశాలు, మెరుగైన ఆరోగ్య సేవలు, విస్తరించిన ఆర్థిక సమ్మిళితత్వం, అందుబాటులోకి వచ్చిన ప్రాథమిక అవసరాలు..ఆర్థిక, సామాజిక కార్యక్రమాల్లో మహిళల భాగస్వామ్యాన్ని విస్తృతం చేశాయి. అయినప్పటికీ.. సమాజంలో మహిళలు పోషిస్తున్న పాత్రకు అనుగుణంగా రాజకీయ రంగంలో, శాసనసభల్లో వారికి తగు ప్రాతినిధ్యం లభించలేదు. ఇది దురదృష్టకరం అని చెప్పుకోవాలి. దాదాపు 80 ఏళ్ల స్వాతంత్ర్యానంతరం ఇప్పుడు ఈ కల సాకారం కాబోతున్నది. పరిపాలనలో, నిర్ణయాధికారంలో మహిళలు భాగస్వాములైతే.. వారిదైన ఆలోచనలనూ, అనుభవాలనూ జోడించడం ద్వారా ప్రజోపయోగ చర్చలు, పాలనా సామర్థ్యం మరింత మెరుగవు తాయనడంలో సందేహం లేదు.

ఆచరణాత్మక రూపంలో సమానత్వానికి ప్రాతినిధ్యం ఉన్న సమాజాన్ని నిర్మించాలన్న మన రాజ్యాంగ నిర్మాతల ఆకాంక్షలను నెరవేర్చడంలో భాగంగా చేపడుతున్న ఈ ప్రయత్నం నిజంగా అభినందించదగ్గదే. శాసనవ్యవస్థల్లో మహిళల పాత్రను బలోపేతం చేయడం అంటే వారిని మనం గౌరవించుకోవడమే. వారి శక్తిని దేశానికి ఉపయోగించడమే అవుతుంది. ఒక ఇంటిని ఎలా అయితే మహిళ నిర్మిస్తుందో, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ప్రతి మహిళకు సమాన భాగస్వామ్యాన్ని అందించే సమాజాన్ని నిర్మించడంలో మనమంతా అవకాశం ఇవ్వాలి. నిజానికి ఇది ఎప్పుడో జరగాల్సిన సత్కార్యం. మహిళల ప్రాతినిధ్యాన్ని ముందుకు తీసుకెళ్లడంలో ఇప్పటికే జాప్యం జరిగింది. శాసన వ్యవస్థల్లో మహిళల భాగస్వామ్యాన్ని పెంపొందించాల్సిన అవసరాన్ని దశాబ్దాల కిందటే గుర్తించినా అడుగు

# మహిళా బిల్లుతో పాటు..సమాజ రుగ్మతలపైనా చర్చించాలి !



కనీసం జిల్లాకో మంచి కార్పోరేట్ తరహా ఆస్పత్రి కట్టలేకపోయారు. ఫీజు రియంబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ లాంటి పథకాలకు వేలకోట్లు వెచ్చిస్తున్న ప్రభుత్వాలు సొంతంగా ఆస్పత్రులను నిర్మించలేక పోతున్నాయి. అన్నింటికి మించి గంజాయి, డ్రగ్స్ విచ్చలవిడిగా వాడేస్తున్నారు. అత్యాచారాలకు లెక్కేలేదు. మహిళల భద్రత డొల్ల అని చెప్పకతప్పదు. అమ్మాయిల అపహరణ కేసులు పెరుగుతున్నాయి. సమజాన్ని పట్టిపపీడిస్తున్న ఈ సమస్యలపై నిరంతరం చర్చించాలి. నిర్మూలనకు చర్యలు తీసుకోవాలి. ఈ క్రమంలో మహిళల రిజర్వేషన్లను ముందుకు తీసుకెళ్లే ముఖ్యమైన బిల్లుపై చర్చించేందుకు, ఆమోదిం చేందుకు ఏప్రిల్ 16న పార్లమెంటు సమావేశం కానుంది. దీనికి చట్టబద్దత కల్పించడం ద్వారా చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు అమలు కానున్నాయి. దీంతో ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న మహిళా రిజర్వేషన్ల క ల సాకారం కానుంది. 2029 ఎన్నికల నుంచి ఇది అమల్లోకి రానుంది. భారత్‌లోని కోట్లాది మహిళల ఆకాంక్షలకు ఇది ప్రతి బింబంగా చూడాలి. మహిళలు అభివృద్ధి సాధించిన ప్పుడే సమాజం పురోగమి స్తుందనే మన సుదీర్ఘ నాగరికతా స్ఫూర్తికి ఇది నిదర్శనం. దేశ జనాభాలో దాదాపు సగం మంది మహిళలే ఉన్నా వారికి ఇన్నాళ్లూ చట్టసభల్లో తగిన ప్రాతినిధ్యం దక్కలేదు. ఈ దేశానికి వారు అందిస్తున్న సేవలు అపారమైనవే కాదు... అమూల్యమైనవి. కూడా. అయినా ఇంకా చిన్నచూపు చూస్తూనే ఉన్నారు. పిల్లను క నే యంత్రాలుగా భావిస్తున్నారు. నిజానికి ప్రతిరంగంలోనూ మహిళలు సాధిస్తున్న అద్భుతమైన విజయాలకు ఎందరో దిక్సూచిగా నిలిచారు. శాస్త్ర, సాంకేతిక రంగాల నుంచి ఔత్సాహిక పారిశ్రామిక రంగం వరకు, క్రీడల నుంచి రక్షణ బలగాల వరకు, సంగీతం నుంచి లలితకళల వరకు దేశాభివృద్ధిలో మహిళలే అగ్రగామిగా ఉన్నారు. కొన్నేళ్లుగా చేసిన ప్రయత్నాలు స్త్రీ సాధికారత దిశగా అనుకూల

రిజర్వేషన్ల బల్లు ఆఆమోదం దక్కాక రానున్న అంటే... 2029లో లోక్‌సభ, వివిధ రాష్ట్రాల శాసనసభలకు ఎన్నికలు జరిగే నాటికి మహిళా రిజర్వేషన్లను అమలుచేయడం ఇక అనివార్యం కానుంది. ప్రజాస్వామ్య వ్యవస్థలో మహిళలకు దక్కాల్సిన ప్రాధాన్యాన్ని అందించేందుకు గత ప్రభుత్వాలు కూడా దశాబ్దాలుగా తమవంతు ప్రయత్నం చేస్తూ వచ్చాయి. కమిటీలు ఏర్పాటయ్యాయి. ముసాయిదా బిల్లులను ప్రవేశపెట్టారు. కానీ అవేవీ కార్యరూపం దాల్చలేదు. అయినప్పటికీ... చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెరగాలన్న అంశంలో విస్తృత ఏకాభిప్రాయం వ్యక్తం అయింది. ఈ ఏకాభిప్రాయ స్ఫూర్తితోనే 2023 సెప్టెంబరులో నారీ శక్తి వందన్ అధీనియంను పార్లమెంటు ఆమోదించింది. భారత చరిత్రలో ఇదో సువర్ణాధ్యా యంగా చెప్పుకోవాలి. మహిళలను శక్తివంతంగా ఎదగడానికి ఇదో ప్రయత్నంగాచూడాలి. వారికి సమున్నత గౌరవం ఇచ్చే చర్యగా భావించాలి. మహిళలకు రిజర్వేషన్లు కల్పించే ఈ అవకాశం మన రాజ్యాంగ స్ఫూర్తికి నిదర్శనంగా చూడాలి. ఓ రకంగా ప్రపంచ దేశాలతో పోలిస్తే మనం ఎంతో ముందున్నామని చెప్పుకోవాలి.


ముందుకు వేయలేదు. ఈ అంశంపై చర్చించారు తప్ప చట్టం చేయలేదు. జనాభాలో సగ భాగంగా ఉన్న వారి ఆకాంక్షలను మన శాసన వ్యవస్థలు ప్రతిబింబించాల్సిన అవసరం ఉంది. మహిళా రిజర్వేషన్ బిల్లుకు లభించే ఆమోదంలో విస్తృత ఏకాభిప్రాయం ముఖ్యం. ఇక్కడ శశభిషలకు తావు లేకుండా ఏకగ్రీవంగా పార్లమెంట్ దీనిని ఆమోదించి తీరాలి. జాతీయ ప్రయోజనాలే పరమావధి అన్న సంకల్పంతో ముందుకు సాగాలి. భారతీయ మహిళల కోసం చేపడుతున్న ఈ ముఖ్యమైన కార్యక్రమానికి మద్దతు అందించాల్సి బాధ్యత అన్న పార్టీలకు ఉంది. ఇకపోతే ఇదే సందర్భంలో దేశాన్ని పట్టిపీడిస్తున్న కొన్న రుగ్మతలనైనా రూపుమాపేందుకు చర్చించాలి. దేశంలో వేళ్లూనుకు పోయిన కులవ్యవస్థపై చర్చించాలి. కులాల వారీగా రిజర్వేషన్లు అనేవి ఉన్నా..కులాల ఉమ్ములాటలు ఆగడం లేదు. దేశ ప్రజలంతా సమానమే అన్న భావన రావాలంటే కుల వ్యవస్థను కూకటివేళ్లతో పెరికివేయాలి. ఈ విషయంపైనా ఇటీవల పలువురు ప్రముఖులు చర్చ లేవనెత్తారు. రాజకీయ పార్టీలు దూరదృష్టితో ఆలోచిస్తే..ఇదేమంత పెద్ద సమస్య కాబోదు.

# అన్నా.. నన్ను దేవుడే పంపిండు...

గజ్వేల్,ఏప్రిల్10(ఆర్ఎన్ఎ): బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి కేసీఆర్‌ను పలకరిస్తూ భావోద్వేగానికి లోనయ్యారు. ' అన్నా.. నన్ను దేవుడే పంపిండు. మీతో కలిసి పని చేయమని' అంటూ కేసీఆర్‌ను ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్నారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఖరిని నిరసిస్తూ కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన జీవన్ రెడ్డి , కుమారులు, జగిత్యాల జడ్పీ మాజీ చైర్ పర్సన్ వసంత సురేశ్ దంపతులు కేసీఆర్‌ను కలిసినవారిలో ఉన్నారు. ఈ సందర్భంగా ఇరువురు పలు అంశాలపై చర్చించారు. తాజా రాజకీయాలు, కాంగ్రెస్ తీరును ఆయన కెసిఆర్‌తో పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎర్రవెల్లిలోని కేసీఆర్ నివాసానికి తొలిసారి వచ్చిన జీవన్ రెడ్డిని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, గంగుల కమలాకర్, ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎల్ రమణ, ఎమ్మెల్యే డా. కె.సంజయ్, మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్, మాజీ ఎమ్మెల్యే కె. విద్యాసాగర్ రావు, పార్టీ నేతలు గ్యాదరి బాలమల్లు, మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి తదితరులు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు.' తెలంగాణకు నష్టం జరుగుతున్న సమయంలో మీతో కలిసి పనిచేయాల్సిన అవసరమున్నదని, మీతో కలిసి పనిచేయమని దేవుడే నన్ను మీదగ్గరికి పంపించిండు. చాలా గ్యాప్ తర్వాత ఇన్నాళ్ల కైనా మీతో కలిసిపనిచేసే అవకాశం రావడం సంతోషంగా ఉంది' అంటూ మనసులోని మాటను వ్యక్తం చేశారు. ఈ సంద్భంగా జీవన్‌రెడ్డిని కేసీఆర్ సన్మానించారు. జీవన్ రెడ్డి కూడా కెసిఆర్‌కు శాలువా కప్పి సన్మానించారు. కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నేతగా ఉండి, తెలంగాణ తనానికి దర్పణంగా నిలిచే జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరడం, కేసీఆర్‌ను 'అన్నా' అని సంబోధిస్తూ భావోద్వేగానికి లోనవ్వడం చూస్తుంటే.. రాబోయే రోజుల్లో రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులు సంభవించబోతున్నాయని స్పష్టమవుతోంది. ముఖ్యంగా ఉత్తర తెలంగాణలో



బీఆర్ఎస్ పార్టీకి ఈ చేరిక ఒక పెద్ద ఊతమివ్వనుంది. మాజీ సీఎం కేసీఆర్‌తో భేటీ అనంతరం మాజీ మంత్రి జీవన్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ అధిష్ఠానం తెలంగాణపై పట్టు కోల్పోయిందని వ్యాఖ్యానించారు. ఒకప్పుడు పీసీసీ చెప్పినట్లు సీఎం నడుచుకునేవారని, ఇప్పుడు సీఎం రేవంత్‌రెడ్డి చెప్పిందే పీసీసీ అమలు చేస్తోందని అన్నారు. కేసీఆర్‌తో దాదాపు 5 గంటలపాటు జీవన్‌రెడ్డి సమావేశమయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. తన విషయంలో పీసీసీ తప్పు చేసి.. ఆ నింద ఏఐసీసీపై వేస్తోందన్నారు. నాకు 14 సార్లు బీ ఫామ్ ఇచ్చారంటే.. అది నా సమర్థతతోనే. కాంగ్రెస్ పార్టీ తిరోగమనంలో పయనిస్తోంది. కాంగ్రెస్ పోవాలి.. కేసీఆర్ రావాలి అని ప్రజల్లో చర్చ మొదలైంది. త్వరలో జగిత్యాలలో సభపెట్టి బీఆర్ఎస్‌లో చేరతానని జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. బీఆర్ఎస్‌లో చేరేందుకు సిద్ధమైన టి.జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని కడిగిపారేశారు. కాంగ్రెస్ అధిష్టానం తెలంగాణపై పట్టు కోల్పోయిందని పేర్కొన్న ఆయన మోసపూరిత కాంగ్రెస్ పోవాలని, కేసీఆర్ మళ్లీ రావాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. ప్రస్తుతం తెలంగాణలో కాంగ్రెస్ తిరోగమనంలో పయనిస్తోందని జీవన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. కేసీఆర్‌తో భేటీ అయిన జీవన్ రెడ్డి ఏప్రిల్ 20న పార్టీలో చేరుతున్నానని ప్రకటించారు. కొన్నాళ్లుగా పార్టీలో జరుగుతున్న పరిణామాలతో కలత చెందాను. అందుకే.. బీఆర్ఎస్‌లో చేరి కేసీఆర్‌తో కలిసి పని చేయాలనుకుంటున్నా. నేను అధికార పార్టీలోకి వెళ్ళట్లేదు. రెండేళ్లలో 3 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు, ఇచ్చింది 17 వేల ఉద్యోగాలు. మొదటి సంవత్సరం 2 లక్షల ఉద్యోగాలు అని అన్నారు.. రెండో సంవత్సరం 1 లక్ష ఉద్యోగాలు అని అన్నారు, ఏమైంది?' అని జీవన్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు. పదవుల కోసమే బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్లాలంటే తాను ఆరోజే వెళ్ళేవాడినని, కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చనందుకు, ప్రజల పక్షాన పోరాడేందుకు తాను బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్లేందుకు నిర్ణయించుకున్నానని జీవన్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్‌తో 20 ఏళ్లకుపైగా అనుబంధాన్ని తెంచుకున్న జీవన్ రెడ్డి శుక్రవారం కేసీఆర్‌ను ఎర్రవల్లిలోని ఆయన నివాసంలో కలిశారు. తన బృందంతో కలిసి వచ్చిన జీవన్ రెడ్డికి గులబీ బాస్ ఆత్మీయంగా ఆళింగనం చేసుకున్నారు.



# సహజత్వం కోసం పరిధులు దాటాను

పరిపూర్ణత, బహుముఖ ప్రజ్ఞ.. ఈ రెండూ అడివి శేష్‌కి అలంకారాలు. అందుకే ఆయన్నంతా పర్‌ఫెక్షనిస్ట్ అంటుంటారు. క్షణం, గూఢచారి, మేజర్, హిట్ 2.. ఈ చిత్రాల దర్శకులెవరైనా.. వీటి విజయాల వెనుక అడివి శేష్ పాత్ర మాత్రం కీలకం. 24క్రాఫ్ట్స్ లోని అన్ని విభాగాలపై అవగాహన ఉన్న అతికొద్దిమంది నటుల్లో అడివిశేష్ ఒకరు. రాశి కన్నా వాసి ముఖ్యమనే సిద్ధాంతాన్ని తూచ తప్పక పాటిస్తారాయన. అందుకే ఆయన సినిమాలు ఆలస్యమవుతూవుంటాయి. ఆయన హీరోగా, షానియల్ డియో దర్శకత్వంలో సుప్రియ యార్లగడ్డ నిర్మించిన 'డెకాయిట్' చిత్రం ఈ నెల 10న విడుదల కానున్నది. ఈ సందర్భంగా సోమవారం హైదరాబాద్‌లో అడివి శేష్ విలేకరులతో ముచ్చటించారు.ఒకరోజు నాకో ఆలోచన వచ్చింది. ఓ బిజీ రోడ్ పైన ఓ కాంక్రిట్ ఫుట్‌పాత్. దానికి ఉన్న చిన్న క్రాక్ నుంచి ఒక చిన్న పువ్వు బయటికి వస్తే? ఈ విజువల్ ఇమాజినేషన్ నుంచే 'డెకాయిట్' కథ పుట్టింది. ఓ తీవ్రమైన కోపం చుట్టూ అల్లుకున్న ప్రేమకథగా 'డెకాయిట్'ని తయారు చేశాం. ఇప్పటివరకూ నేను చేసిన యాక్షన్ సినిమాల్లో ఓ చిన్నభాగం ప్రేమకథను చూశారు. కానీ 'డెకాయిట్' అందుకు పూర్తి భిన్నం. ఇది కంప్లీట్ లవ్‌స్టోరీ. నా గత చిత్రాలను దృష్టిలో పెట్టుకొని, యాక్షన్ సినిమాలో లవ్ చూడటానికి ఈ సినిమాకు రావొద్దు. లవ్‌స్టోరీలో యాక్షన్ చూడటానికి రండి.. అంతా హ్యాపీగా ఫీలవుతారు. ఇందులో భావోద్వేగాలన్నీ సహజంగా ఉంటాయి. మృణాళ్ ఠాకూర్ అద్భుతమైన నటి. ఆమెతో నటించడం గొప్ప అనుభవం. అలాగే అనురాగ్ కశ్యప్, ప్రకాశ్‌రాజ్ వంటి లెజెండ్స్ ఈ పానిండియా సినిమాకు పనిచేశారు. ఇందులో నేను పోషించిన హరి పాత్ర నా గత చిత్రాలతో పోలిస్తే భిన్నంగా ఉంటుంది. తను ఏ విషయాన్నయినా మొహం మీదే మాట్లాడతాడు. ఆనందాన్నీ, ఆగ్రహాన్నీ దాచుకోడు. అందుకే ఈ పాత్ర కోసం సహజంగా నాలో ఉన్న లిమిటేషన్స్‌ని దాటాను. ఎప్పుడు లేనిది డ్యాన్సులు కూడా చేశాను. పాత్ర కోసమే మదనపల్లి యాస అలవాటు చేసుకున్నా. ఇక మ్యూజిక్ విషయానికొస్తే.. భీమ్స్ చాలా ఫ్రెష్ మ్యూజిక్ ఇచ్చారు. 'రుబారు' సాంగ్ రెహమాన్ పాటలా ఉందనే ప్రశంసలు వస్తున్నాయి. ఇక 'హలో బ్రదర్'లోని ఐకానిక్ సాంగ్ 'కన్నెపిట్టరో కన్నుగొట్టరో..' సరైన సందర్భంలో ఒకేసారి వస్తుంది. ఇదే ప్లేస్‌లో హిందీలో 'చీజ్ బడీ హే మస్తు మస్తు' సాంగ్ ఉంటుంది. పోలాకి విజయ్ అద్భుతమైన డ్యాన్స్ మూమెంట్స్ ఈ పాటకు హైలైట్. సాంకేతికంగా అన్ని విధాలుగా సినిమా ఆకట్టుకుంటంది.నేనెప్పుడూ బిజీగానే ఉంటాను. కానీ నా సినిమాలు లేట్ అవుతూవుంటాయి. నేను సినిమా చేసే తీరు అలా ఉంటుంది. వరుసగా సినిమాలు చేయాలంటే నాలో ఉన్న రచయితను పక్కన పెట్టాలి. ప్రస్తుతం 'గూఢచారి 2' షూటింగ్ జరుగుతున్నది. ఆ సినిమా తర్వాత వేరేవారి విజన్‌లో కూడా..

# వారాణాసిలో మరో బాలీవుడ్ నటి ?




మహేష్ బాబు హీరోగా రూ. 1300 కోట్ల భారీ బ్జడెట్‌తో తెరకెక్కుతున్న అడ్వెంచర్ ఎపిక్ 'వారణాసి'. ఈ చిత్రాన్ని రాజమౌళి అత్యంత ప్రతిష్టాత్మకంగా ఐమ్యాక్స్ ఫార్మాట్‌లో చిత్రీకరిస్తున్నారు. ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్న ఈ సినిమాలో పృథ్వీరాజ్ సుకుమారన్ విలన్‌గా నటిస్తుండగా, ఆర్. మాధవన్ కూడా ఒక కీలక పాత్రలో కనిపించబోతున్నారు. ఇక ఈ మూవీ పై రోజుకో ఆసక్తికర వార్త బయటకు వస్తోంది. ప్రస్తుతం హైదరాబాద్‌లోని రామోజీ ఫిలిం సిటీలో వేసిన భారీ వారణాసి సెట్‌లో మహేష్ బాబు (రుద్ర), ప్రియాంక చోప్రా (మందాకిని)లపై కీలక సన్నివేశాలను రాజమౌళి చిత్రీకరిస్తున్నారు. ఈ షెడ్యూల్ ముగియగానే ఒక గ్రాండ్ సాంగ్ షూటింగ్ జరగనుందని, అందులో మహేష్ బాబు సరసన నటించేందుకు మరో బాలీవుడ్ స్టార్ హీరోయిన్‌ను చిత్రబృందం సంప్రదించినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే ప్రియాంక చోప్రా తన పాత్ర కోసం ఒక అదిరిపోయే డ్యాన్స్ నెంబర్ ఉండాలని కోరగా, ఈ స్పెషల్ సాంగ్ సినిమాకే హైలైట్‌గా నిలుస్తుందని సమాచారం. ఇక హాలీవుడ్ స్థాయి విజువల్స్ కోసం అంటార్కిటికా వంటి లొకేషన్లలో కూడా షూటింగ్ జరిపిన జక్కన్న, ఈ స్పెషల్ సాంగ్‌ను విజువల్ వండర్‌గా తీర్చిదిద్దబోతున్నారట. ఏప్రిల్ 7, 2027న ఉగాది కానుకగా విడుదల కాబోతున్న ఈ చిత్రం, భారతీయ సినిమా చరిత్రలో సరికొత్త రికార్డులను సృష్టించడం ఖాయమని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

# పెద్ది డిజిటల్ హక్కుల కోసం నెట్‌ఫ్లిక్స్ పోటీ

**మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, దర్శకుడు బుచ్చిబాబు సన కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న 'పెద్ది' చిత్రం**





రిలీజ్‌కు ముందే టాలీవుడ్‌లో సంచలనాలు సృష్టిస్తుంది. రూరల్ స్పోర్ట్స్ డ్రామాగా రూపొందుతున్న ఈ సినిమాపై మొదటి నుంచే భారీ అంచనాలు ఉన్నాయి. తాజాగా ఈ అంచనాలను మరింత పెంచేలా ఓటీటీ హక్కుల విషయంలో భారీ డీల్ కుదిరినట్లు సమాచారం. ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ 'పెద్ది' డిజిటల్ స్ట్రీమింగ్ హక్కుల కోసం ఏకంగా రూ.130 కోట్ల ఆఫర్ ఇచ్చినట్లు టాలీవుడ్ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. తెలుగుతో పాటు ఇతర భాషల హక్కులు కలిపి ఈ డీల్ కుదిరిందని చెబుతున్నారు. ఒక తెలుగు సినిమా కేవలం ఓటీటీ రైట్స్ ద్వారానే ఇంత భారీ మొత్తాన్ని రాబట్టడం ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారింది.ఇంకా ఆసక్తికర విషయం ఏమిటంటే, సినిమా థియేటర్లలో సాధించే విజయాన్ని బట్టి అదనంగా రూ.20 కోట్ల బోనస్ ఇవ్వాలని కూడా నెట్‌ఫ్లిక్స్ ప్రతిపాదించిందట. అంటే 'పెద్ది' బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్‌గా నిలిస్తే, మొత్తం డిజిటల్ డీల్ విలువ రూ.150 కోట్లకు చేరుకునే అవకాశం ఉంది. ఇది రామ్ చరణ్‌కు ఉన్న గ్లోబల్ మార్కెట్ క్రేజ్‌ను మరోసారి నిరూపిస్తోందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.



# కమల్‌హాసన్ కూడా చేయని పాత్ర

'నటులందరికీ కొలమానం కమల్‌హాసన్. ప్రపంచ సినీచరిత్రలో ఆయన చేసినన్ని వైవిధ్యమైన పాత్రలు ఎవరూ చేయలేదు.. చేయబోరు. అయితే.. 'గాయపడ్డ సింహం'లో నేను పోషించిన 'ధర్మ' తరహా పాత్ర ఆయనక్కూడా రాలేదు. ఆయన కూడా చేయలేదు. ఇది నాకు మాత్రమే దక్కిన అదృష్టం. ఈ పాత్రలో చాలా వేరియేషన్స్ ఉంటాయి. ఇది నా కెరీర్‌లోనే గుర్తుండిపోయే పాత్ర. కశ్యప్ తప్పకుండా ఇన్నోవేటివ్ డైరెక్టర్ అవుతాడు. పవన్ సాధినేని భుజాలపై ఈ సినిమాను మోశాడు. ఇది డైరెక్టర్స్ సినిమా. తప్పకుండా అందరికీ నచ్చుతుంది' అని జేడీ చక్రవర్తి అన్నారు. తరుణ్‌భాస్కర్ హీరోగా రూపొందుతున్న యాక్షన్ కామెడీ ఎంటర్‌టైనర్ 'గాయపడ్డ సింహం'.జేడీ చక్రవర్తి కీలక పాత్ర పోషిస్తున్నారు. కశ్యప్ శ్రీనివాస్ దర్శకుడు. చక్రవర్తి మంతిన, భానుకిరణ్ ప్రతాప, విజయ్‌కృష్ణ లింగమనేని, ఉమేష్ బన్సాల్ నిర్మాతలు. పవన్ సాధినేని సమర్పకుడు. మే 1న సినిమా రిలీజ్ కానుంది. జేడీ చక్రవర్తి పోషిస్తున్న ధర్మ పాత్రను పరిచయం చేస్తూ రూపొందించిన గ్లింప్స్‌ని సోమవారం హైదరాబాద్‌లో రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఈవెంట్‌లో జేడీ చక్రవర్తి మాట్లాడారు. ఇందులో జేడీ చక్రవర్తి మాఫియా డాన్‌గా నటిస్తున్నట్టు గ్లింప్స్ చెబుతున్నది. మాఫియా డాన్ ధర్మ చేసే ఆయుధాల అక్రమ రవాణా, డ్రగ్స్ తదితర యాక్టివిటీస్‌ని ఈ గ్లింప్స్‌లో చూడొచ్చు. జేడీ చక్రవర్తి స్క్రీన్‌ప్రెజెన్స్, 'బ్రూటల్ ధర్మ'గా ఆయన మేకోవర్ ఆకర్షణీయంగా ఉంది. ఇంకా ఈ కార్యక్రమంలో పవన్ సాదినేని, డైరెక్టర్ కశ్యప్, నిర్మాత భాను కిరణ్ ప్రతాప కూడా మాట్లాడారు.



# మా అంగీకారం తీసుకోవాల్సిందే!

ఎప్పుడూ ఏదో ఒక వ్యవహారంతో వార్తల్లో ఉండే తారాల్లో జాన్వీకపూర్ ఒకరు. నిజానికి సినిమాల కంటే సోషల్ మీడియా ద్వారానే ఎక్కువ వార్తల్లో నిలుస్తుంటుంది జాన్వీకపూర్. రీసెంట్‌గా ఫ్రీలాన్స్ ఫొటోగ్రాఫర్ల ప్రవర్తనపై ఈ అందాలభామ ఇరిటేట్ అయ్యింది. తను ఎలాంటి పరిస్థితుల్లో ఉన్నదో కూడా చూడకుండా, ఎక్కడబడితే అక్కడ, ఎప్పుడు పడితే అప్పుడు ఫొటోలు తీసి, వాటిని సోషల్ మీడియాలో సర్క్యులేట్ చేయడంపై జాన్వీకపూర్ బాహాటంగానే భగ్గుమంది. 'అందంగా ఫొటోలు తీయడం ఓ కళ. అలాగే ఫొటోలకు ఫోజులివ్వడం కూడా కళే. అయితే దీనికి వేళాపాళా అవసరం. మేం సిద్ధంగా లేనప్పుడు, ఎలా పడితే అలా ఫొటోలు తీసి, వాటిని సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం వల్ల.. నెటిజన్ల నుంచి విమర్శలు మేం ఎదుర్కోవలసి వస్తున్నది. 'హాట్‌గా లేదు.. అందంగా లేదు..' అంటూ వాళ్లు కామెంట్లు పెడుతుంటే, ఒక నటిగా నాకెంత బాధగా ఉంటుందో ఆలోచించారా?. జిమ్‌కెళ్లినా, ఎయిర్‌పోర్ట్‌కెళ్లినా, ఏ ప్రైవేటు కార్యక్రమానికి హాజరైనా ఈ పాపరాజీలు(ఫ్రీలాన్స్ ఫొటోగ్రాఫర్లు) మాత్రం మమ్మల్ని వదలడం లేదు. దయచేసి వారందరికీ నేను మనవి చేసేదొక్కటే. మా ఫొటోలు తీయండి. కానీ మా అంగీకారంతో తీయండి. మేం సిద్ధంగా లేనప్పుడు ఫొటోలు తీసి, మా అందానికి చెడ్డ పేరు తేవొద్దు.. ప్లీజ్' అంటూ చెప్పుకొచ్చింది జాన్వీ.



# పూజా స్థానంలో మమితా?

ప్రేమలు, డ్యూడ్ చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు చేరువైంది మలయాళీ సోయగం మమితా బైజు. ఎప్పుడూ చిరునవ్వులు చిందిస్తూ చిద్విలాసంగా కనిపించే ఈ సుందరికి యువతలో మంచి ఫాలోయింగ్ ఉంది. సూర్య నటిస్తున్న తెలుగు సినిమా 'విశ్వనాథ్ అండ్ సన్స్' చిత్రంలో సూర్యకు జోడీగా నటిస్తున్నదీ అందాల భామ. తాజా సమాచారం ప్రకారం తెలుగులో ఈ సొగసరి మరో భారీ ఆఫర్‌ను సొంతం చేసుకున్నట్లు తెలిసింది. శర్వానంద్-శ్రీనువైట్ల కాంబోలో తెరకెక్కనున్న 'జార్జ్‌క్రిష్' అనే రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్‌లో మమితాబైజు కథానాయికగా ఖరారైందని సమాచారం. ఈ సినిమాలో ఇద్దరు కథానాయికలకు చోటుండగా.. ఇప్పటికే ఓ నాయికగా రుక్మిణి వసంత్‌ను ఖరారు చేశారు. రెండో కథానాయిక ఎంపిక కోసం పూజాహెగ్డేతో పాటు పలువురు హీరోయిన్ల పేర్లను పరిశీలించిన చిత్రబృందం చివరకు మమితాబైజుని ఖరారు చేశారని తెలిసింది. త్వరలో ఈ చిత్రం సెట్స్‌మీదకు వెళ్లనుంది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.